జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 02, అక్టోబర్ 2024



జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ బుధవారం 02, అక్టోబర్ 2024 ‖ ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం



## గ్రీన్ ఎనర్జీ హబ్‌గా రాయలసీమ!

- కర్నూలులో హైకోర్ట్ బెంచ్
- జిల్లాను అన్ని విధాలా అభివృద్ధి చేస్తాం
- గుండ్రేవుల, గురు రాఘవేంద్ర, ఆర్డీఎస్ ప్రాజెక్టులు పూర్తి చేసి ప్రతి ఎకరాకు సాగునీరు
- దీపావళి నుండి ఉచిత గ్యాస్ సిలిండర్
- వచ్చే డిసెంబర్ నెలాఖరుకు టీచర్ పోస్టుల భర్తీ
- రాష్ట్రవ్యాప్తంగా 65 లక్షల మందికి పెన్షన్ల పంపిణీ
- పుచ్చకాయలమాడను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతాం
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

**పత్తికొండ, మహానాడు:** 'రాయలసీమను గ్రీన్ ఎనర్జీ హబ్‌గా మార్చుతాం. సోలార్, విండ్ పవర్ ఉత్పత్తి చేయడం ద్వారా రాయలసీమ ప్రాంతంలో యువతకు ఉద్యోగ అవకాశాలు వస్తాయి. రాయలసీమలో పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసి ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తాం. కర్నూలులో హైకోర్ట్ బెంచ్ ఏర్పాటు చేస్తాం. వచ్చే దీపావళి పండుగ నుండి సూపర్ 6 పథకాల్లో భాగమైన ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని అమలు చేసి మీ ఇంట్లో దీపం వెలిగిస్తాం' అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అన్నారు. కర్నూలు జిల్లా, పత్తికొండ నియోజకర్గం, పుచ్చకాయలమాడలో పేదల సేవలో కార్యక్రమంలో భాగంగా మంగళవారం సామాజిక భద్రతా పింఛన్లను పంపిణీ చేశారు. ఇంటింటికీ తిరిగి లబ్ధిదారులకు పింఛను అందించి వారి యోగ క్షేమాలు అడిగి

మిగతా.. 2లో



### లడ్డూ కల్తీ ఘటనపై తాత్కాలికంగా
## సిట్ నిలిపివేత

- డీజీపీ ద్వారకా తిరుమలరావు

**విజయవాడ,మహానాడు:** తిరుమల లడ్డూ తయారీకి ఉపయోగించిన నెయ్యిలో కల్తీ జరిగిందనే అంశంపై ఏపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన 'సిట్' దర్యాప్తును తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు డీజీపీ ద్వారకా తిరుమలరావు మంగళవారం ప్రకటించారు. సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తరపున న్యాయ వాదులు చేసిన సూచన మేరకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. తదుపరి విచారణ అనంతరం సుప్రీంకోర్టు ఆదేశాలకు అనుగుణంగా విచారణ కొనసాగిస్తామని చెప్పారు.

### ఈపీడీసీఎల్‌లో
## రఘురామ 'మహిమ'

- రఘురామ్ కనస్ట్రక్షన్ సంస్థకి రూ.954 కోట్లతో అండర్ గ్రౌండ్ కేబుల్ వర్క్ కాంట్రాక్ట్
- పెద్దిరెడ్డి సిఫారసు కారణంగా 30 శాతం నిధులు అదనంగా రూ.1300 కోట్లకు కాంట్రాక్ట్?
- కాంట్రాక్ట్ అప్పగించి ఏడాది కావస్తున్నా ఇప్పటికీ పనులు ప్రారంభించని రఘురామ్ కనస్ట్రక్షన్స్
- రఘురామ్ కనస్ట్రక్షన్స్ సంస్థ వెనుకంజ వేస్తే ఈపీడీసీఎల్‌కు రూ.500కోట్ల నష్టం
- ఎక్సెస్ నిధులతో కాంట్రాక్ట్ ఓకే కావడానికి పది శాతం ముడుపుల ఆరోపణలు?
- 25 శాతం ఎక్సెస్ ప్రతిపాదనతో పనులు
- ఈపీడీసీఎల్‌కు వెయ్యి కోట్ల రూపాయల నష్టం
- 'యూరో ఎగ్జిమ్' అనే వెస్టిండీస్ బ్యాంకు పేరిట బ్యాంకు గ్యారంటీ
- రుషికొండ భవనం కోసం రూ.12 కోట్ల వ్యయంతో కంటైనర్ సబ్ స్టేషన్
- రూ.2.5 కోట్ల నుండి రూ.3 కోట్ల వ్యయంతో నిర్మించ వచ్చు
- రూ.9 కోట్ల ప్రజాధనం వృధా
- ముఖ్యమంత్రికి తెలుగునాడు విద్యుత్ కార్మిక సంఘం నేతల ఫిర్యాదు
- ఆ రెండు డిస్కంలలో ఇంకా వైసీపీ హవా!
- పాత అక్రమాలు కప్పిపుచ్చుతున్న ఆ ఇద్దరు సిఎండీలు?

(మార్తి సుబ్రహ్మణ్యం)

కూటమి సర్కారు గద్దెనెక్కి వంద రోజులు దాటుతున్నా.. ఆ రెండు డిస్కమ్‌లలో ఇంకా వైసీపీ వాసనలే ఘుమఘుమలాడుతున్నాయి. నాటి సీఎం జగన్, నాటి మంత్రి పెద్దిరెడ్డి కనుసన్నల్లో నడిచిన ఆ కంపెనీకి, అతి ప్రేమతో కట్టబెట్టిన పనులు ఇప్పుడు ఈ పీ డీ సీ ఎల్ కొంపముంచ బోతున్నాయి. పాలకుల ఆశీస్సులతో వందలకోట్ల కాంట్రాక్టు దక్కించుకున్న సదరు కంపెనీ ఇప్పటికీ పనులు మొదలెట్టలేదు. ఒకవేళ ఆ కంపెనీ ఇప్పుడు ఆ పనులు తనవల్ల కాదని చేతులెత్తేస్తే.. ఈఎస్‌పిడిసిఎల్ నెత్తిన అక్షరాలా వెయ్యి కోట్ల రూపాయల పిడుగు ఖాయం. జగన్ మళ్లీ సీఎం అవుతారన్న ఆశతో, రిషికొండ రాజప్రాసాద వెలుగుల కోసం 12 కోట్లతో నిర్మించిన కంటైనర్

మిగతా.. 2లో



### త్వరలో క్యాడర్
## దగ్గరకు చంద్రబాబు!

- టీడీపీ అధినేత సంచలన నిర్ణయం
- సిద్ధమవుతున్న రోడ్ మ్యాప్

**అమరావతి, మహానాడు:** తెలుగుదేశం పార్టీ(టీడీపీ) ఆంధ్రా క్యాడర్‌కు ఇది శుభవార్త! త్వరలో ఆ పార్టీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించనున్నారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలను, నేతలను కలవనున్నారు. ఈ మేరకు అధిష్ఠానం సంచల నిర్ణయం తీసుకుంది. ఇందుకు సంబంధించిన రోడ్ మ్యాప్ సిద్ధమవుతోంది. కొన్ని నియోజకవర్గాల్లోని ఎమ్మెల్యేలపై పార్టీ క్యాడర్ తీవ్ర అసంతృప్తితో రగిలిపోతోంది. అటువంటి నియోజకవర్గాలపై అధిష్ఠానం దృష్టి సారించి చర్యలకు సిద్ధమవుతోంది.

సమస్యలు ఉన్న నియోజకవర్గాల్లో మండలాల వారీగా పార్టీ కోసం కష్టపడిన నాయకులను గుర్తించి త్రీమెన్ కమిటీలు వేసే దిశగా చంద్రబాబు అడుగులు వేస్తున్నారు. పార్టీ కోసం ఎవరు కష్టపడ్డారు? పార్టీ కష్టాల్లో ఉన్నప్పుడు ఎవరు ఆర్థికంగా అండగా నిలిచారు? ఏ నాయకుడు ఎంతమేర పార్టీ కోసం పనిచేశారు? అనేది పూర్తి సైంటిఫిక్ డేటా అధినేత తన వద్ద ఉంచుకుని అంతర్గతంగా సమీక్షిస్తున్నారు. దీంతో సమస్యలు ఉన్న

మిగతా.. 2లో



## ఇసుక తవ్వకాలకు అనుమతి

**విజయవాడ,మహానాడు:** పట్టా భూములు, డీకేటీ భూముల్లో ఇసుక తవ్వకాలకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతించింది. ఈ మేరకు గనుల శాఖ ముఖ్య కార్యదర్శి ఎంకే మీనా తాజాగా ఉత్తర్వులు జారీ చేశారు. భూ యజమానులు నిబంధనల మేరకు ఇసుక విక్రయాలు చేసుకోవచ్చు. కాగా.. గ్రామ, వార్డు సచివాలయాల్లో ఇసుక ఆన్లైన్, ఆఫ్లైన్ బుకింగ్ ప్రక్రియ ప్రారంభమైన సంగతి తెలిసిందే.




## రూ.99కే క్వార్టర్ మద్యం

**విజయవాడ,మహానాడు:** నూతన మద్యం విధానం ద్వారా మద్యం ధరలు తగ్గించారు. రూ.99కే క్వార్టర్ మద్యం లభించేలా ఎమ్మార్పీలు నిర్ణయించారు. వైకాపా హయాంలో మద్యంపై 10 రకాల పన్నులు విధించేవారు. వాటిని నూతన మద్యం విధానంలో 6కు కుదించారు.

కొత్తగా మాదకద్రవ్యాల నియంత్రణ సుంకం విధించారు. ల్యాండెడ్ కాస్ట్‌పై 2 శాతం మేర ఈ పన్ను ఉంటుంది. దీని ద్వారా ఏడాదికి రూ.90 కోట్ల నుంచి రూ.100 కోట్ల వరకూ సమకూరుతుందని అంచనా వేస్తున్నారు.



హెచ్ పి ఎఫ్ ఎస్ ప్రాజెక్ట్ ద్వారా మద్యం షాపులకు దరఖాస్తులు — 03



రజనీకాంత్‌కు స్టెంట్ — 03

## రోడ్లను ఆక్రమించిన ఆలయాలు, దర్గా, చర్చి, గురుద్వారాలు తొలగించాల్సిందే

- ప్రజల భద్రతే ముఖ్యం తప్ప మత విశ్వాసాలు కాదు
- బుల్డోజర్ జస్టిస్‌పై సుప్రీంకోర్టు వ్యాఖ్యలు



**ఢిల్లీ,మహానాడు:** ప్రజల భద్రతే ముఖ్యం తప్ప మత విశ్వాసాలు కాదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. భారతదేశం లౌకిక దేశమని గుర్తుచేస్తూ రోడ్లను ఆక్రమించిన ఆలయాలు, దర్గాలు, గురుద్వారాలు ఏ మతానికి చెందిన కట్టడాలైనా సరే.. తొలగించాల్సిందేనని తేల్చిచెప్పింది.

ప్రజల భద్రత విషయంలో రాజీ ధోరణి ఎట్టి పరిస్థితుల్లోనూ కూడదని వివరించింది. బుల్డోజర్ జస్టిస్ కు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్ల విచారణ సందర్భంగా, సుప్రీంకోర్టు మంగళవారం ఈ వ్యాఖ్యలు చేసింది. బుల్డోజర్ జస్టిస్ ను వ్యతిరేకిస్తూ దాఖలైన పిటిషన్లను మంగళవారం సుప్రీం న్యాయ మూర్తులు జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథన్ విచారించారు. రాష్ట్ర ప్రభుత్వాల తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపిస్తూ, ఒకటీ రెండు సంఘటనల ఆధారంగా, న్యాయస్థానం ఓ అంచనాకు రావద్దని కోరారు. ఇళ్ల కూల్చివేతలకు సంబంధించి ముందుగా నోటీసులు జారీ చేస్తున్నట్లు తెలిపారు. అక్రమ కట్టడాలని తేల్చాక నోటీసులు ఇచ్చి



కూల్చివేస్తున్నట్లు వివరించారు. ఏదో ఒక ఘటననో, ఓ వర్గం వారి ఆరోపణలతోనో కూల్చివేతలు అక్రమమని భావించవద్దని కోరారు.

దీనిపై స్పందించిన ధర్మాసనం మనది లౌకిక దేశమని గుర్తుచేస్తూ.. మత విశ్వాసాలకన్నా ప్రజల భద్రతే ముఖ్యమని గతంలోనూ పలు తీర్పుల్లో స్పష్టం చేసినట్లు తెలిపింది. రోడ్లపై ఉన్న మతపరమైన కట్టడాలను తొలగింపును కోర్టు సమర్థించిందని గుర్తుచేసింది. నిందితుల ఇళ్ల కూల్చివేత విషయంలోనే అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయని, ఆక్రమణల తొలగింపు చట్టప్రకారమే జరగాలన్నదే ధర్మాసనం అభిప్రాయమని స్పష్టం చేసింది.

## పవన్‌కు వెన్నునొప్పి

- మెట్లమార్గంలో మోకాలినొప్పి
- స్విమ్స్ నుంచి ఫిజియోథెరపీ డాక్టరు
- మెట్ల మార్గంలోనే గంట విశ్రాంతి



**తిరుమల,మహానాడు:** ప్రాయశ్చిత్త దీక్ష విరమణ కోసం తిరుమలకు వెళ్లిన జనసేనాధిపతి, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అస్వస్థతకు గురయ్యారు. మెట్ల మార్గం ద్వారా తిరుమలకు నడిచే క్రమంలో పవన్ తొలుత కొంచెం వేగం పెంచారు. దానితో ఆయనకు వెన్ను నొప్పి ప్రారంభమయింది. ఫలితంగా కొద్దిసేపు విశ్రాంతి తీసుకున్నారు. మళ్లీ నడక ప్రారంభించిన తర్వాత, ఆయనకు మోకాలి నొప్పి వచ్చింది. అప్పటికే పవన్ నీక్యాప్ వేసుకుని నడిచారు. దీనితో దాదాపు గంటసేపు అక్కడే విశ్రాంతి తీసుకోవలసి వచ్చింది. ఈలోగా స్విమ్స్ నుంచి ఫిజియోథెరపిస్టు వచ్చి, ఆయనకు వైద్య సేవలందించారు.

## లడ్డూ కల్తీపై చంద్రబాబు "మాస్టర్ స్ట్రోక్"!

(భోగాది వేంకట రాయుడు)

లడ్డూ కల్తీ విచారణ అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబు "మాస్టర్ స్ట్రోక్ " వదిలారు. తన నేతృత్వం లోని రాష్ట్ర ప్రభుత్వం నియమించిన సిట్ చేపట్టిన దర్యాప్తును ఓ రెండు రోజులు నిలుపుదల చేశారు.

ఇది పూర్తిగా నిలిచిపోతుందా, లేక తిరిగి దర్యాప్తు కొనసాగిస్తుందా అనేది మరో రెండు రోజుల్లో.. అంటే గురువారం తెలియవచ్చు. లేదా మరి కొద్దిరోజుల అనంతరం టెలియవచ్చు .

గురువారం నాడు సుప్రీం కోర్టు ఈ అంశం ఆలకిస్తుంది. అది ఏమి నిర్ణయం తీసుకుంటుందో తెలియదు కదా! అందుకే, రాష్ట్ర ప్రభుత్వంపై న్యాయమూర్తులు మళ్ళీ ఎటువంటి వ్యాఖ్యలు చేయడానికి అవకాశం లేకుండా ...సిట్ దర్యాప్తును నిలుపుదల చేశారు. "మేము సొంతంగా దర్యాప్తు చేయడం లేదు యువరానర్. తమరు ఏది చెబితే అదే. అందుకు వీలుగా మేము సిట్ దర్యాప్తు ఆపేశాం. దర్యాప్తు జరగాలనేదే మా ఉద్దేశం తప్ప, అది ఎలా జరిగినా అభ్యంతరం లేదు యువరానర్...." అంటూ రాష్ట్ర ప్రభుత్వ న్యాయవాదులు సుప్రీం కోర్టు లో తెల్ల జండా ఎగరేస్తారని ఒక అంచనా.

దానితో, న్యాయమూర్తుల మనసులు కొంత



మెత్తబడి, "లేదు లేదు . సిట్ ను వేశారు కదా ! దానితోనే దర్యాప్తు చేయించండి. కాకపోతే నెల రోజుల్లో దర్యాప్తు నివేదికను సీల్డ్ కవర్ లో మాకు అందచేయండి " అని అంటారేమో అనేది కొందరు న్యాయవాదుల అంచనాగా ఉంది. అప్పుడు, సిట్ విశ్వసనీయత అనూహ్యంగాపెరుగుతుంది. ఎవరూ పేరుపెట్టడం కుదరదు.


ఒకవేళ, సీబీఐకి వెళ్ళాలి అని సుప్రీం కోర్టు భావించినప్పటికీ బీ రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చిన ఇబ్బంది ఏమీ ఉండదు.

ఆవు నెయ్యి ...కిలో 319 రూపాయలు ఇస్తున్నారు అంటేనే అది నెయ్యి కాదు అని అర్థం . ఆవు నెయ్యి కానే కాదు. ఆ ధరకు ఎప్పటి నుంచి ఇస్తుంటేబీఅప్పటి నుంచి అది ఆవు నెయ్యి కాదు అనేదే అర్థం .

చూపులకు మాత్రమే అది నెయ్యి . నిజానికి కల్తీ నూనె ఏదో నెయ్యి అని సరఫరా చేస్తున్నారని ఎవరైనా భావించే అవకాశం లేకపోలేదు . ఇక దానిని కల్తీ చేసే అవకాశం ఉండకపోవచ్చు. అయితే , శంకు లో నుంచి పోస్తే గానీ , తీర్థం కాదు కదా ! అందుకే ఓ ' దర్యాప్తు '. ఆ పని తిరుమల కొండపై ఉన్న డీ ఎస్ పీ అయినా చేయగలరు . ఒక వారం పది రోజుల్లో....' విషయం ' ఏమిటో తేల్చేయ గలరు.

కానీ, ' బిల్డ్ అప్ ' కోసం ఒక ఐ జీ , ఒక డీ ఐ జీ , ఒక ఎస్ పీ , ఒక అదనపు ఎస్ పీ , సీఐలతో ఒక స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం (SIT)ను ఏర్పాటు చేశారు.

మిగతా.. 2లో



దసరా స్పెషల్ - ప్రత్యేక బస్సుల్లో సాధారణ ఛార్జీలే — 03



పట్టా భూమిని...రీ సర్వేలో గ్రామకంఠం చేసేశారు! — 08

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
2
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ బుధవారం 02, అక్టోబర్ 2024 ‖

## త్వరలో క్యాడర్ దగ్గరకు చంద్రబాబు!

మొదటి పేజీ తరువాయి..

నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలకు ఝలక్ తప్పదని విశ్లేషకులు భావిస్తున్నారు. ఏ నాయకుడిని, కార్యకర్తని పార్టీకి దూరం కానివ్వడానికి వీలు లేదు అని, ఏ స్థాయి నాయకుడికి అయినా నష్టం జరగడానికి వీలు లేని విధంగా యాక్షన్ ప్లాన్ సిద్ధమవుతోంది.

2014–2019 మధ్య తరహాలో శాసన సభ్యుల మీద పార్టీని వదిలేసి నష్టపోయిన పరిస్థితి ఏర్పడింది. మరలా అదేవిధంగా వ్యవహరిస్తే కొన్ని నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు చేసే అరాచకాలు, అక్రమ సంపాదన, క్యాడర్ ని నిర్లక్ష్యం చేయడం వంటి చర్యలతో రాబోయే ఎన్నికలలో పార్టీ తీవ్రంగా నష్టపోతుందని అని భావించి, ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్టు తెలుస్తోంది.

ముఖ్యంగా పార్టీ కేంద్ర కార్యాలయానికి కనుక ఎమ్మెల్యే వలన ఇబ్బంది పడుతున్నాం అని గాని, ఏదైనా సమస్య ఎమ్మెల్యే పరిధిలో ఉన్నప్పటికీ కూడా పరిష్కరించలేకపోవడం, కొన్ని చోట్ల కార్యకర్తలు ఆగ్రహాలతో కట్టలు తెంచుకోని రోడ్లపైకి రావడం, మీడియా ముందు వారి ఆవేదన వెలిబుచ్చడం వంటి వాటి గురించి ఆయా ఎమ్మెల్యే లపై చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మీరు మీ నియోజకవర్గాల్లో సమన్వయం చేసుకోలేకపోవడం వలనే కదా వారు ఇక్కడకు వచ్చి వేడుకుంటున్నారని అంటున్నారు. దీని పై ఆయా ఎమ్మెల్యే లను ఉద్దేశించి “ఇంత అసమర్ధంగా ఉన్నారా, ఒంటెద్దుపోకడ మంచిది కాదు అని ఆ ఎమ్మెల్యేలపై అధినేత ఆగ్రహిస్తున్నారు. రాజకీయాలలో భేదాభిప్రాయాలు ఉండటం సహజం, వాటిని చర్చించుకోని సమన్వయం చేసుకోవాలి, అంతే కానీ క్యాడర్ ను గాలికి వదిలేస్తా అంటే అధిష్ఠానం చూస్తూ ఊరుకోదు అని కొందరు సీనియర్ నేతలకు బాబు చురకలు అంటించారు.

## లడ్డూ కల్తీపై చంద్రబాబు “మాస్టర్ స్ట్రోక్”!

మొదటి పేజీ తరువాయి..

నిజానికి , టీటీడీ ఈ ఓ శ్యామల రావు స్థాయిలో “ విచారించి “ కేసులు పెట్టాల్సిన వారిపై కేసులు పెట్టేసి ,తిరుపతి ప్రసాదాలు యథా విధిగా నడిపిస్తే …దొరకాల్సిన దొంగలు దొరికేసేవారు .

ఇప్పుడు సిట్ దర్యాప్తు లో అయినా ,రేపు ఇంకో దర్యాప్తు లో అయినా బీ దొంగలు ఉంటే….దొరికి తీరుతారు .

ఎందుకు అంటే ….అక్కడ ఉన్నది డాక్యుమెంట్లు. వేరే సాక్షులు అవసరం పెద్దగా అవసరం లేదు . డాకుమెంట్లే మాట్లాడతాయి .

ఈ 319 రూపాయల నెయ్యి ఎప్పటి నుంచి సరఫరా చేస్తున్నారు ?

ఈ టెండర్‌తో పాటు ఎవరెవరు టెండర్లు వేశారు ?

ఈ సరఫరా దారులను ఎవరు, ఏ ప్రాతిపదికన సరఫరా చేశారు ?

ఈ సరఫరా దారులకు సబ్ కాంట్రాక్టర్లు ఉన్నారా?

వారు కిలో కి ఎంత ఛార్జ్ చేశారు ?

మెయిన్ సరఫరాదారులకు కిలో కి ఎంత మిగిలింది ?

వీళ్ళకు ముందు ఎవరు, ఎంత ధరకు , ఎంత కాలం ఆవు నెయ్యిని సరఫరా చేశారు ?

వారిని ఎవరు, ఎప్పుడు, ఎందుకు మార్చారు ?

మార్చడానికి కారణాలు ఏమిటి !

రివర్స్ టెండరింగ్ ఒక్క నెయ్యి సరఫరా దారులకేనా ? లేక ఇంజనీరింగ్ పనులకు కూడా వర్తింప చేశారా ?

టీటీడీ లో రివర్స్ టెండరింగ్ విధానం అమలు చేయమని టీటీడీ బోర్డు కు ఎవరు చెప్పారు ?

ఈ రివర్స్ టెండరింగ్ తో స్వామి వారి ధనం ఎంత మిగిల్చారు ?

నెయ్యి నాణ్యత పరీక్షకు కొండ మీద ఉన్న వసతులు ఏమిటి ?

నాణ్యత ధ్రువీకరణ కోసం ,నమూనాలను గుజరాత్ లోని డిబిబిసి కి పంపించడం ఇదే మొదటి సారా ? గతం లో కూడా పంపారా ?

ఇప్పుడు కిలో 319 రూపాయలకు నెయ్యి సరఫరా చేసే కాంట్రాక్టర్ గతం లో కూడా నెయ్యి సరఫరా చేశారా ? లేక మొదటి సారిగా సప్లై చేస్తున్నారా ?

ఈ దిండిగల్ సరఫరా దారుడు ఎంతకాలం గా నేతి వ్యాపారం లో వున్నాడు?

స్వామి వారికి గాకుండా, ఇంకా ఎవరెవరికి సరఫరా చేస్తున్నారు, ఏ ధరకు?

ఇలాటి సవాలక్ష ప్రశ్నలకు సమాధానాలు అన్నీ డాక్యుమెంట్స్ లో ఉంటాయి. అవి దాచేస్తే దాగవు . చించేస్తే చినిగిపోవు . పైపెచ్చు అక్కడ ఉన్నది ధర్మారెడ్డి కాదు . జే.శ్యామల రావు .

అందువల్ల ….ఆ కాగితాలు ముందేసుకుని కూర్చుంటే ….బీ సిట్ అయినా , సీబీఐ అయినా , కొండమీద ఉద్యోగం చేసే డీ ఎస్పీ అయినా ….దొంగలను వదిలేయడం కుదరదు .

అందుకే , నిర్ణయాన్ని సుప్రీం కోర్టు కే వదిలేయాలని చంద్రబాబు అనుకుని ఉంటారు.

అయితే , తాను నియమించిన స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ ను చంద్రబాబే ‘ లెట్ డౌన్ ‘ చేశారని భావించేవారు కూడా లేక పోలేదు .

తిరుపతి లడ్డూ కల్తీ పై సిట్ ను వేసి , ఇప్పుడు వెనకడుగు వేయడం తో , ఆయనలో “ఆత్మ విశ్వాసం” లోపించిందా అన్న అనుమానాలు కొందరు వ్యక్తం చేస్తున్నారు . తాను తీసుకున్న నిర్ణయం సరియైనదే అన్న భావన చంద్రబాబు లో లోపించిందా అన్న సందేహాలు కూడా కొందరిలో తలెత్తుతున్నాయి . నిజానికి , మొత్తం డాక్యుమెంట్స్ అన్నీ ముందేసుకు కూర్చుని , 24 గంటలూ చిత్రిక పట్టి , ఒక ప్రాథమిక నివేదిక ను రూపొందించి 3 వ తేదీన ఒక సీల్డ్ కవర్ లో సుప్రీం కోర్టు కు సమర్పించి , ‘ ఇదీ మా సిట్ చేసిన దర్యాప్తు…’ అని చెప్పి ఉంటేబీ రాష్ట్ర ప్రభుత్వ క్రెడిబులిటీ కి వన్నె వచ్చి ఉండేదని ఒక రిటైర్డ్ అదనపు డీజీపీ అన్నారు.



ఒకటి మాత్రం ఖాయం . ఎవరు దర్యాప్తు చేసినా , “విషయం “ బయట పడి పోతుంది .

సీబీఐ అయితే ఒక్కటే చిక్కు . “ దర్యాప్తు “ ఓ పది , పన్నెండేళ్ళు సాగకుండా రాష్ట్ర ప్రభుత్వం చూడాలి . మూడు నెలల్లో దోషులు అరెస్టు కావాలి .

లేకపోతే , ఇది కూడా మరో వివేకానంద రెడ్డి మర్డర్ కేస్ అవుతుంది.







## గొప్ప హృదయాలు!

**ఉండవల్లి, మహానాడు:** విజయవాడ వరద బాధితులను ఆదుకునేందుకు ఉండవల్లిలోని నివాసంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ను కలిసి పలువురు విరాళాలు అందజేశారు. తాడిపత్రికి చెందిన రోటరీ క్లబ్ ప్రతినిధులు రూ.1,10,000, పల్నాడు జిల్లా అర్చకసేవా సంఘం ప్రతినిధి జి.కృష్ణమాచార్యులు రూ.లక్ష, వేములపల్లి శివరామకృష్ణ రూ. 50 వేలు, గుంటూరుకు చెందిన ఆర్.రవి కుమార్ రూ. 50 వేలు, కదిరికి చెందిన ఎక్స్ సర్వీస్ మెన్ అసోసియేషన్ ప్రతినిధి కె.శ్రీనివాసులు రూ. 20 వేలు, కన్నెగంటి నవ్యత రూ. 8 వేల విరాళం అందించారు.

వరద బాధితులను ఆదుకునేందుకు తమవంతు సాయం అందించిన దాతలకు మంత్రి నారా లోకేష్ కృతజ్ఞతలు తెలిపారు.



# ఈపీడీసీఎల్‌లో రఘురామ ‘మహిమ’

మొదటి పేజీ తరువాయి..

సబ్‌స్టేషన్ అసలు విలువ మూడు కోట్లరూపాయలేనట. ఇవన్నీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు, టీడీపీ అనుబంధ కార్మిక సంఘ నేతలు చేసిన ఫిర్యాదులే! అసలు కూటమి సర్కారు ఏర్పడి మూడునెలలు దాటుతున్నా, ఇంకా ఎస్పీడీసీఎల్, ఈపీడీసీఎల్ బాసులు మాత్రం.. దేదీప్యమానంగా వె లిగిపోతుండమే ఆశ్చర్యం. మరి ఆ కంపెనీపై చర్యల కొరడా ఝుళిపిస్తారా? ఇద్దరు బాసుల స్థానంలో కొత్త అధికారులను నియమిస్తారా? అన్నదే ఇప్పుడు చర్చ.

రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వంద రోజులు పూర్తయింది. రాష్ట్ర వ్యాప్తంగా కూటమి ప్రభుత్వ వంద రోజుల విజయాలను ‘ఇది మంచి ప్రభుత్వం’ పేరుతో ప్రచారం చేస్తున్నారు.

టీడీపీ, జనసేన, బిజెపి నేతలు ‘ఇది మంచి ప్రభుత్వం’ అంటూ ఇంటింటా ప్రచారం చేస్తుంటే.. వైసీపీ అస్మదీయ అధికారులు మాత్రం ‘ఇది మంచి ఛాన్స్’ అంటూ పండుగ చేసుకుంటున్నారు. ఎక్కడ ఆ పండుగ? ఏమిటి ఆ ఛాన్స్ అని ఆశ్చర్యపోతున్నారా?.. అయితే ఈ వివరాలు చదవండి..

ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీఇపిడిసిఎల్), ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీఎస్పీడిసిఎల్) లలో పరిస్థితి చూస్తే ఇంకా వైసీపీ హవా నడుస్తుందనే విమర్శలు వినిపిస్తున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా మూడు డిస్కంలుగా విద్యుత్ పంపిణీ సంస్థలు పని చేస్తున్నాయి. ఏపీ ఇపిడిసిఎల్, ఏపీ సిపిడిసిఎల్, ఏపీ ఎస్పీడిసిఎల్.. ఈ మూడు డిస్కంలలో ఏటా వేల కోట్ల రూపాయల టర్నోవర్ జరుగుతుంది.

ఇంతటి కీలక డిస్కంలలో సాధారణంగా రాష్ట్రంలో ఏ ప్రభుత్వ అధికారంలో ఉంటే, ఆ ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా నడుచుకునే అధికారులకు ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ (సిఎండి)లుగా అవకాశం ఇస్తుంటారు. రాష్ట్రంలో ప్రభుత్వాలు మారినప్పుడల్లా కీలక శాఖల్లో అధికారులు మారుతూనే ఉంటారు.

ఐఎఎస్, ఐపిఎస్ అధికారుల ప్రాధమ్యాలు మారుతుంటాయి. రాష్ట్ర ప్రభుత్వ కీలక శాఖల ఉన్నతాధికారుల మాదిరిగానే డిస్కంల సిఎండిలు మారడం కూడా సంప్రదాయంగా వస్తోంది. కానీ ఈసారి రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం కుప్పకూలి, టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చినా ఆ రెండు డిస్కంల విషయంలో మాత్రం ఇంకా మార్పులు జరగలేదు.

టీడీపీ కూటమి అధికారంలోకి రాగానే.. ఆంధ్రప్రదేశ్ మధ్య ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీ సిపిడిసిఎల్) సిఎండిగా ఐఏఎస్ అధికారి పంతంశెట్టి రవిని నియమించారు. జూలై 22వ తేదీన బాధ్యతలు చేపట్టిన రవి, ఇటీవల విజయవాడ వరదల సమయంలో సమర్థవంతమైన సేవలు అందించారు.

వరదల కారణంగా దెబ్బతిన్న డివిజన్లలో, విద్యుత్ పునరుద్ధరణ పనులు యుద్ధప్రాతిపదికన చేయించారు. కానీ ఏపీ ఈపీడీసీఎల్, ఏపీ ఎస్పీడిసిఎల్ లలో మాత్రం, ఇందుకు పూర్తి భిన్నమైన పరిస్థితులు కొనసాగుతున్నాయి. ఈపీడీసీఎల్ సిఎండి ఇ. పృథ్వీ తేజ 2023 ఏప్రిల్ 18వ తేదీన బాధ్యతలు చేపట్టగా.. ఎస్పీడిసిఎల్ సిఎండి సంతోష్ రావు 2023 ఏప్రిల్ 21న ఆ హోదాలోకి వచ్చారు. వీరిద్దరూ అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన రెడ్డికి, అప్పటి విద్యుత్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామ చంద్రరెడ్డికి అత్యంత సన్నిహితులులన్న ముద్ర.. నాటి మీడియా కథనాలు వెల్లడించాయి. జగన్మోహన రెడ్డి, పెద్దిరెడ్డి ఏం చెబితే అది ఈ రెండు డిస్కంలలో తుచ తప్పకుండా జరిగిపోయేవన్న విమర్శలు మీడియాలో వెల్లువెత్తిన విషయం తెలిసిందే.

ఈపీడీసీఎల్‌లో అండర్ గ్రౌండ్ కేబుల్ వర్క్ పనులు నిర్వహించడానికి, రఘురామ్ కనస్ట్రక్షన్ అనే సంస్థకి కాంట్రాక్ట్ కట్టబెట్టారు. రూ.954 కోట్ల విలువైన ఈ పనిని, అప్పటి మంత్రి పెద్దిరెడ్డి సిఫారసు కారణంగా 30 శాతం నిధులు అదనంగా రూ.1300 కోట్లకు ఆ సంస్థకు కట్టబెట్టారు. ఎక్సెస్ నిధులతో కాంట్రాక్ట్ ఓకే కావడానికి పది శాతం నిధులు ముడుపులు చేతులు మారాయనే ఆరోపణలు ఉన్నాయి. దీనిపై అప్పట్లోనే మీడియాలో కథనాలు వెలువడిన విషయం తెలిసిందే.

ఈ కాంట్రాక్ట్ అప్పగించి ఏడాది కావస్తున్నా.. రఘురామ్ కనస్ట్రక్షన్స్ సంస్థ మాత్రం, ఇప్పటికీ పనులు ప్రారంభించలేదు. పెద్దిరెడ్డి బినామీ సంస్థ కావడం వల్లనే, ఇప్పటికీ సిఎండి కార్యాలయం ఆ పనుల ఊసెత్తడం లేదనే విమర్శలు వస్తున్నాయి. ఇప్పుడు ఆ ప్రాజెక్టు అంచనా వ్యయం కూడా పెరిగిపోవడం వల్ల, రఘురామ్ కనస్ట్రక్షన్స్ సంస్థ కనుక వెనుకంజ వేస్తే ఈపీడీసీఎల్ సంస్థకు రూ.500కోట్ల మేరకు నష్టం రావడం ఖాయం.

పనులు ప్రారంభించని ఆ సంస్థ మీద చర్యలు తీసుకుందామన్నా.. ‘యూరో ఎగ్జిమ్’ అనే వెస్టిండీస్ బ్యాంకు పేరిట, బ్యాంకు గ్యారంటీ ఇచ్చి చేతులు దులుపుకున్నారు. భారతీయ రిజర్వు బ్యాంకు గుర్తింపు లేని యూరో ఎగ్జిమ్ బ్యాంకు గ్యారంటీని, అధికారులు ఏవిధంగా ఆమోదించారో ఆ బ్రహ్మదేవుడికే ఎరుక.

ఈపీడీసీఎల్ పరిధిలోనే అగ్రికల్చర్ సపరేట్ సిస్టమ్ నిమిత్తం జిల్లాల వారీగా టెండర్లు పిలవాలని, కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. ఐదు పాత జిల్లాలకు ఐదు యూనిట్లుగా టెండర్లు పిలవాల్సి ఉండగా.. జగన్మోహన రెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదేశాల మేరకు రెండు పనులుగా టెండర్లు పిలిచి, 25 శాతం ఎక్సెస్ ప్రతిపాదనతో జగన్ బినామీలకు ఆ పనులు కట్టబెట్టారన్న ఆరోపణలు అప్పుడే వినిపించాయి.

సాధారణంగా విద్యుత్ శాఖలో పనులకు కాంట్రాక్టర్లే.. 20నుండి 25 శాతం లెస్ అంచనాతో టెండర్లు వేస్తుంటారు. కానీ ఈపీడీసీఎల్ సిఎండి మాత్రం, 25శాతం అదనపు నిధులతో ఈ వర్క్‌ను ఆయా కాంట్రాక్టర్లకు కట్టబెట్టడం ద్వారా సంస్థకు వెయ్యి కోట్ల రూపాయల మేరకు నష్టం వాటిల్లినట్లు తెలుస్తోంది. దీనికి కూడా యూరో ఎగ్జిమ్ బ్యాంక్ గ్యారంటీయే అంగీకరించడంతో, ఈపీడీసీఎల్ సంస్థ ఏమీ చేయలేని పరిస్థితి నెలకొంది.

తిరిగి రాష్ట్రంలో వైసీపీ అధికారంలోకి వస్తుందనే భ్రమలో.. విశాఖ రుషికొండ చెంతనే జగన్మోహన రెడ్డి క్యాంపు కార్యాలయం అంటూ వందల కోట్లు వెచ్చించి, ఒక ఇంద్ర భవనంలాంటి భవనం నిర్మించిన సంగతి తెలిసిందే. రుషికొండ భవనం కోసం రూ.12 కోట్ల వ్యయంతో కంటైనర్ సబ్ స్టేషన్ నిర్మించారు.

వాస్తవానికి రుషికొండ భవన సామర్థ్యానికి అవసరమైన ఓపెన్ సబ్ స్టేషన్ రూ.2.5 కోట్ల నుండి రూ.3 కోట్ల వ్యయంతో నిర్మించ వచ్చు. కానీ జగన్మోహన రెడ్డి పట్ల అతి ప్రేమతో, ఈపీడీసీఎల్ సిఎండి, ఈ కంటైనర్ సబ్ స్టేషన్ నిర్మించడం వల్ల.. దాదాపు రూ.9 కోట్ల ప్రజాధనం వృధా అయింది.

కొత్త ప్రభుత్వంలో కొత్త సిఎండిలు వస్తే కనుక డిస్కంలలోని అనేక అవకతవకలు వెలుగులోకి వస్తాయి. కానీ జగన్మోహన రెడ్డి అస్మదీయ అధికార గణమే.. ఇంకా ఆ రెండు డిస్కంలలో తిష్ట వేసుకు కూర్చోవడంతో, పాత అక్రమాలు వెలుగులోకి రాకుండా పాతరేసే ప్రయత్నాలు చేస్తున్నారు.


ఇటీవల ఉద్యోగుల బదిలీల సందర్భంగా కూడా డిస్కంల పాత సిఎండిలు, కూటమి నేతల సిఫార్సులను పరిగణనలోకి తీసుకోకుండా.. సిబ్బందిని ఇబ్బందుల గురి చేశారని తెలుగునాడు విద్యుత్ కార్మిక సంఘం నేతలు ముఖ్యమంత్రికి కూడా ఫిర్యాదు చేశారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ఇపిడిసిఎల్, ఎస్పీడిసిఎల్ సంస్థలకు కొత్త సిఎండిలను నియమించాలని డిస్కంల సిబ్బంది కోరుతున్నారు.

# గ్రీన్ ఎనర్జీ హబ్‌గా రాయలసీమ!

తెలుసుకున్నారు. అనంతరం గ్రామ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.

### ఏ రాష్ట్రంలో లేని విధంగా పింఛన్ల అందజేత

ఏ రాష్ట్రంలో లేని విధంగా ఆంధ్ర రాష్ట్రంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద పెన్షన్లు రూ.4 వేలు అందిస్తున్నాం. ఎన్టీఆర్ తొలిసారి రూ.35లతో పింఛన్లను ప్రవేశపెట్టారు. 1996లో నేను రూ.75కు పెంచాను. 2014లో మళ్లీ ముఖ్యమంత్రి అయ్యాక 200 ఉన్న పింఛన్ ను వెయ్యి రూపాయలకు పెంచి తర్వాత రూ.2 వేలు చేశాను. కానీ గత ప్రభుత్వం సంవత్సరానికి రూ.250 చొప్పున వెయ్యి పెంచడానికి 5 ఏళ్లు సమయం



తీసుకుంది. పెన్షన్లను పంపిణీ చేసేందుకు అధికార యంత్రాంగం మొత్తం ఒకటో తేదీ ఉదయమే పేదల సేవలో నిమగ్నం అయ్యేలా చర్యలు తీసుకున్నాం. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 65 లక్షల మంది లబ్ధిదారులకు 12,580 కోట్లు చొప్పున సంవత్సరానికి 34 వేల కోట్ల రూపాయల పెన్షన్లను పేదవారికి పంచి వారి మొముల్లో చిరునవ్వులు చూస్తున్నాం. గత ప్రభుత్వంలో సీఎం మీటింగ్ అంటే పరదాలు కట్టేవారు.. చెట్లు కొట్టేసేవారు. గతంలో సీఎం మీటింగ్ అంటే ప్రజలకు నరకం కనిపించేది’ అని చంద్రబాబు అన్నారు.

### ఆర్థిక అసమానతలు తగ్గిస్తాం


‘ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంతో పాటు ఆర్థిక అసమానతలను తగ్గించడానికి కృషి చేస్తున్నాం. పెన్షన్ల తరహాలోనే ప్రభుత్వ ఉద్యోగులందరికీ ఒకటో తేదీనే జీతాలు సక్రమంగా ఇస్తున్నాం. రాష్ట్రంలో అనేక సమస్యలు ఉన్నాయి.. వంద రోజుల ప్రణాళికలో అనేక కార్యక్రమాలు చేపట్టి లక్ష్యాలు సాధించాం. ప్రతి కుటుం బానికి అండగా ఉండి జీవన ప్రమాణాలు పెంచి మెరుగుపరిచేందుకు కృషి చేస్తాం. రాష్ట్రవ్యాప్తంగా 175 అన్న క్యాంటీన్లు ప్రారంభించాం. 15 రూపాయలకే టిఫిన్ తో పాటు రెండు పూటలా భోజనమును ఇచ్చి పేదవాడి కడుపు నింపుతున్నామన్నారు. యువత నైపుణ్యానికి పదును పెట్టి మెరుగైన ఉద్యోగ అవకాశాలు కల్పిం చేందుకు స్కిల్ సెన్సెస్ సెంటర్లను కూడా నెలకొల్పుతాం. 1995లో తాను సమైక్య ఆంధ్ర ముఖ్యమంత్రిగా ఉండి హైదరాబాద్ నగరాన్ని అభివృద్ధి చేశా. ఇదే తరహాలో ఆంధ్ర రాష్ట్రానికి పూర్వయోగం తీసుకొచ్చేందుకు అందరి సహకారంతో కృషి చేస్తా. 1995 తరహా లోనే ప్రస్తుతం కూడా అధికారులను, రాజకీయ నాయకులను పరుగులు పెట్టించి పనులు చేయిస్తా అని అన్నారు.

### గత పాలకుల తప్పులు.. ఇప్పుడు శాపాలు

‘నేను సీఎంగా బాధ్యతలు తీసుకునే నాటికి ఖజానాలో చిల్లి గవ్వలేదు. రూ.10 లక్షల కోట్లు అప్పు ఉంది. ఇందుకు ప్రతినెలా లక్ష కోట్ల రూపాయల వడ్డీని చెల్లిస్తున్నాం. రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభం ఉన్నప్పటికీ వినూత్న ఆలోచనలతో బయటపడే పరిస్థితికి రావడానికి ప్రయత్నిస్తున్నాం. గత ప్రభుత్వ పాలకుల తప్పులు ఇప్పుడు శాపాలుగా మారాయి. పత్తికొండ ప్రాంతంలో హంద్రీనీవా ప్రధాన కాలువ నుండి అన్ని చెరువులకు నీళ్లు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకుని ప్రాజెక్టు పనులు ప్రారంభించి పూర్తి చేసినప్పటికీ గత ప్రభుత్వం ఒక్క ఎకరాకు కూడా నీళ్లు ఇవ్వలేని పరిస్థితి ఏర్పడింది. వేదవతి, గురు రాఘవేంద్ర, కెసి కెనాల్, గుండ్రేవుల ప్రాజెక్టులను అభివృద్ధి చేసి ప్రతి ఎకరాకు నీళ్లు ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటాం. అలాగే హంద్రీ నీవా నీళ్ళు పుచ్చకాయలుమాడ గ్రామానికి ఇస్తాం’ అని సీఎం హామీ ఇచ్చారు.

### 90 శాతం రాయితీతో డ్రిప్

‘డ్రిప్ సౌకర్యం ద్వారా 90 శాతం సబ్సిడీతో బిందు, తుంపర్ల సేద్య పరికరాలను రైతులకు మళ్ళీ ఇస్తాం. ధాన్యం రైతులకు రూ.1670 కోట్లు గత ప్రభుత్వం అప్పు పెడితే మేం వచ్చి వాటిని చెల్లించి, రైతాంగాన్ని ఆదుకున్నాం. వైసీపీ ప్రభుత్వం చేసిన విధ్వంసం అంతా ఇంతా కాదు. గత ప్రభుత్వం ప్రజలకు సేవలు అందిం చడంలో నిర్వీర్యం అయిందని..ప్రస్తుతం అధికారులతో సమర్ధవంతంగా పనిచేయిస్తున్నాం. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు మెగా డీఎస్సీ ద్వారా 16,347 ఉద్యోగాలు భర్తీ చేసేందుకు డిసెంబర్ నెల ఆఖరుకు పరీక్షలు నిర్వహిస్తున్నాం. అవి పూర్తయిన వెంటనే కొలువులు ఇచ్చే బాధ్యత తీసుకుంటాం. చదువుకున్న నిరుద్యోగ యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించేం దుకు ప్రణాళిక తయారు చేస్తున్నాం. యువత ఆసక్తి



మేరకు సంబంధిత రంగాలలో నైపుణ్యం గల శిక్షణ ఇచ్చి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తాం. పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి చేసి ప్రభుత్వ, ప్రైవేట్ సెక్టార్లలో 7 లక్షల 50 వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించేం దుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నాం. రాష్ట్రంలో 50% సమస్యలు భూ సంబంధిత సమస్యలే నాకు అర్జీల రూపంలో వస్తున్నాయి. వీటిని తెరదించేందుకు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దు చేశాం. ప్రజల భూముల సరిహద్దులు చెరిపేశారు.. వాటిని సరిచేస్తున్నాం. భూములు అన్నింటినీ రీ సర్వే చేయించి ప్రభుత్వ రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తాం’ అని అన్నారు.



### గుండ్రేవుల, గురు రాఘవేంద్ర, ఆర్డీఎస్ ప్రాజెక్టులను పూర్తి

‘ఉచిత ఇసుకను ఈనెల 15 నుండి పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకొస్తాం. స్థానికంగా అవసరాలు తీర్చేందుకు నదులు, వాగుల్లో ఉన్న ఇసుకను మీరే సొంతంగా తీసుకెళ్లొచ్చు. పోలవరం పనులను మళ్లీ ప్రారంభించి పూర్తి చేయడంతో పాటు కృష్ణా డెల్టాలకు నీళ్లను తీసుకువచ్చి అక్కడి నుండి శ్రీశైలం తద్వారా రాయలసీమకు ప్రాంతానికి కరువు సమస్య లేకుండా చూస్తాం. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు తుంగభద్ర డ్యామ్ లో గేటు కొట్టుకుపోతే ఇక్కడి నుండే పర్యవేక్షించి మంత్రులను, అధికారులను మన రాష్ట్రంలో నిపుణులైన ఇంజనీర్ కన్నయ్య నాయుడును అక్కడికి పంపించి గేటును పునరుద్ధించడంతోపాటు నీళ్లను వృధా కాకుండా వినియోగించుకునే పరిస్థితి తీసుకొచ్చాం. పెండింగ్‌లో ఉన్న గుండ్రేవుల, గురు రాఘవేంద్ర, ఆర్డీఎస్ ప్రాజెక్టు లను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటాం.

### ఇండస్ట్రియల్ హబ్‌గా ఓర్వకల్లు

‘కర్నూలు నుండి బళ్లారి వరకు జాతీయ రహదారి నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం. కర్నూలు నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడంతో పాటు హైకోర్టు బెంచ్ ను కూడా ఏర్పాటు చేస్తాం. కర్నూలు నగరాన్ని చక్కటి నగరంగా చేయడమే గాక పార్లమెంటు పరిధిలోని అన్ని నియోజకవర్గాల అభివృద్ధికి కృషి చేస్తాం. ఓర్వకల్లును ఇండస్ట్రీయల్ హబ్ గా మార్చుతాం. నూతన మద్యం పాలసీ విధానాన్ని తీసుకొచ్చి కల్తీ మద్యాన్ని అరికట్టాం. మద్యం విధానంలో శెట్టిబలిజ, ఈడిగ, గౌడలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పించాం. భారత దేశంలో ఆంధ్ర రాష్ట్రం అగ్రగామిగా ఉండేందుకు స్వర్ణాంధ్ర@2047 ప్రణాళిక తీసుకొస్తున్నాం. తెలుగు వారు ముందు ఉండాలన్నదే నా లక్ష్యం. టెక్నాలజీ జీవి తంలో పెను మార్పులు తీసుకొస్తోంది. డ్రోన్ టెక్నాలజీ ద్వారా ఎక్కడెక్కడ సమస్యలు ఉన్నాయో గుర్తించి పరిష్కరించే దిశలో ప్రయత్నిస్తామన్నాం’ అని అన్నారు.

### పంచాయతీలకు మహర్ధశ

‘ఒకే రోజున 13,380 గ్రామసభలు నిర్వహించిన ఏకైక రాష్ట్రం ఆంధ్ర రాష్ట్రం. 4,500 కోట్ల రూపాయలతో పనులు మంజూరు చేసి ప్రారంభించాం. గత ప్రభుత్వం రూ.990 కోట్ల రూపాయల పంచాయతీ నిధులను మళ్ళిస్తే కూటమి ప్రభుత్వం వచ్చాక విడుదల చేశాం. దీంతో కేంద్రం ప్రభుత్వం నుండి 1200 కోట్ల రూపాయలను మంజూరు చేసింది. జల్ జీవన్ మిషన్ ద్వారా ఇంటింటికీ మంచినీరు అందించేందుకు కేంద్రం వాటా ఇస్తోంది. రాష్ట్ర వాటా నిధులు కేటాయించి ఇంటింటికీ కుళాయి ద్వారా 3 ఏళ్లలో నీరు ఇస్తాం. ప్రతి ఇంటికీ కరెంట్, కుళాయి, సిలిండర్, టాయిలెట్ ఉండాలి. ఇళ్లు లేనివారికి సొంతిల్లు కట్టి ఇస్తాం. రాయలసీమలో చిన్న పరిశ్రమలను ప్రోత్సాహిస్తాం’ అని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
3
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 02, అక్టోబర్ 2024 ||

## కానిస్టేబుల్ నియామక పరీక్ష ప్రక్రియ పునఃప్రారంభం

- హోం మంత్రికి ధన్యవాదాలు తెలిపిన లోకేష్

**అమరావతి, మహానాడు:** అర్ధాంతరంగా నిలిపివేసిన కానిస్టేబుల్ నియామక పరీక్ష ప్రక్రియను వెంటనే ప్రారంభిస్తున్నామని ప్రకటించిన హోం శాఖా మంత్రి వంగలపూడి అనితకి విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ ధన్యవాదాలు తెలిపారు. ప్రిలిమినరీ పరీక్ష తరువాత రిక్రూట్మెంట్ రెండో దశలో జరగాల్సిన శారీరక ధారుఢ్య పరీక్షలు వేర్వేరు కారణాలతో వాయిదా పడటం వల్ల తాము పడుతున్న ఇబ్బందులను ప్రజాదర్బార్‌కు వచ్చిన నిరుద్యోగులు నా దృష్టికి తీసుకొచ్చారు. వీరి వినతిని పరిశీలించాలని హోం మంత్రి గారికి పంపగా, వారు సానుకూలంగా స్పందించి రిక్రూట్మెంట్ ప్రక్రియలో తరువాత దశలు ప్రారంభిస్తామని ప్రకటించారు.



ఇది కానిస్టేబుల్ అర్హత పరీక్ష పాసైన నిరుద్యోగులకు చాలా సంతోషకరమైన సమాచారమని మంత్రి నారా అన్నారు.

## దసరా స్పెషల్ - ప్రత్యేక బస్సుల్లో సాధారణ ఛార్జీలే

**అమరావతి,మహానాడు:**

దసరా పండుగ కోసం సొంతూళ్లకు వెళ్లేవారి కోసం ఏపీఎస్ ఆర్టీసీ అదిరిపోయే వార్త చెప్పింది. అక్టోబర్ 4 నుంచి 20 వరకు 6 వేల 100 ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు ఆర్టీసీ ప్రకటించింది. అంతే కాకుండా రాను పోను టికెట్ బుకింగ్ చేసుకున్న వారికి టికెట్ ధరలో 10 శాతం రాయితీ సైతం ఇవ్వనుంది.

దసరా పండుగ రద్దీ దృష్ట్యా ప్రతి ప్రయాణికుడినీ సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చేలా ఏపీఎస్‌ఆర్టీసీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. నవరాత్రుల్లో తిరుమల సహా అమ్మవారి ఆలయాలు కిక్కిరిసి పోతుండటంతో, ఆ యాత్రాంతాలకు బస్సులు ఏర్పాటు చేయడంలో అత్యధిక ప్రాధాన్యత ఇచ్చింది. పెద్దఎత్తున ప్రత్యేక బస్సులు నడపాలని నిర్ణయించిన ఆర్టీసీ, ఈ మేరకు అన్ని రకాలు ఏర్పాట్లు చేసింది.

ప్రత్యేక బస్సుల్లో ఎక్కడా అదనపు ఛార్జీలు వసూలు చేయక పోగా, టికెట్ ఛార్జీలపై ప్రత్యేక రాయితీలు ఇవ్వాలని నిర్ణయించారు. ప్రత్యేక బస్సులన్నింటిలోనూ సాధారణ బస్సుల్లో ఛార్జీలనే వసూలు చేయనుండగా, ఈ సారి రాను పోను టికెట్ బుకింగ్ చేసుకున్న వారికి టికెట్ ధరలో 10 శాతం రాయితీ ఇవ్వనుంది. హైదరాబాద్, విజయవాడ, తిరుపతి మధ్య నడిచే ఎసీ బస్సుల్లోనూ టికెట్ ఛార్జీపై పది శాతం రాయితీ అమలు చేయాలని ఆర్టీసీ నిర్ణయించింది.

### 6 వేల 100 ప్రత్యేక బస్సులు

శరన్నవరాత్రులు సహా దసరా పండుగ రద్దీ దృష్ట్యా ప్రయాణికులు ఇబ్బందులు పడకుండా ఆర్టీసీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రముఖ దేవీ ఆలయాలు సహా పలు పుణ్యక్షేత్రాలకు రద్దీ ఎక్కువగా ఉంటుందని భావించి ఆ మేరకు అదనపు బస్సులను ఆర్టీసీ ఏర్పాటు చేసింది. ఈ నెల 3 నుంచి దేవీ శరన్నవరాత్రులు ప్రారంభం కానుండటంతో అప్పట్నుంచీ బస్సులను అందుబాటులో ఉంచనున్నారు.

రద్దీ దృష్ట్యా రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాలకు 6 వేల 100 ప్రత్యేక బస్సులు ఆర్టీసీ సిద్ధం చేసింది. దసరా పండుగ ముందు రోజుల్లో ఈనెల 4 నుంచి 11 వరకు 3 వేల 40 బస్సులు ఏర్పాటు చేసింది. దసరా పండుగ తర్వాత రోజుల్లో ఈ నెల 12 నుంచి 20 వరకు 3వేల 60 బస్సులు నడపాలని ఏర్పాట్లు చేసింది.

### ప్రత్యేక బస్సుల్లో సాధారణ ఛార్జీలే

ఏపీలోని అన్ని జిల్లా కేంద్రాలు, సహా ముఖ్య నగరాలు, పట్టణాలు, ఆధ్యాత్మిక కేంద్రాలకు అదనపు బస్సులు ఏర్పాటు చేసింది. విశాఖపట్నం, విజయవాడ, కర్నూలు, రాజమహేంద్రవరం, తిరుపతి, అనంతపురం, విజయనగరం, కాకినాడ, భీమవరం, అమలాపురం, కడప, శ్రీశైలం, మార్కాపురం, ఒంగోలు, తుని, శ్రీకాకుళం, నెల్లూరు , భద్రాచలం తదితర ప్రాంతాలకు బస్సులు ఏర్పాటు చేసినట్లు ఆర్టీసీ వెల్లడించింది.

హైదరాబాద్, చెన్నై, బెంగళూరు, సహా పొరుగు రాష్ట్రాల్లోని పలు ప్రాంతాలకూ రానుపోను ఆర్టీసీ బస్సులు నడపాలని నిర్ణయించింది. ప్రయాణికులపై భారం మోపకూడదని నిర్ణయించిన ఏపీ ప్రభుత్వం, ప్రత్యేక బస్సుల్లో సాధారణ ఛార్జీలనే వసూలు చేయాలని ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావును ఆదేశించింది.



### ముందస్తు రిజర్వేషన్ చేసుకునే సౌకర్యం

అన్ని బస్సుల్లోనూ సాధారణ బస్సు టికెట్ల ధరనే వసూలు చేయాలని ఎండీ అన్ని డిపోలకూ ఆదేశాలు జారీ చేశారు. దూర ప్రాంతాలకు నడిచే అన్ని బస్సుల్లోనూ ముందస్తుగా టికెట్లను బుకింగ్ చేసుకునే సదుపాయం కల్పించినట్లు ఎండీ వెల్లడించారు. నవరాత్రుల్లో బెజవాడ ఇంద్రకీలాద్రిపై వెలసిన కనకదుర్గమ్మ దర్శనానికి భక్తులు విశేష సంఖ్యలో వస్తారు.

సాధారణ భక్తులతో పాటు భవానీలు పెద్దఎత్తున తరలివస్తారు. ఉత్తరాంధ్ర, ఉభయగోదావరి, గుంటూరు, ప్రకాశం తదితర జిల్లాల నుంచి అత్యధికంగా వస్తారు. అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ప్రాంతాల్లోనూ ఆయా బస్ డిపోల నుంచి అదనపు బస్సులు సమీకరించుకుని ఏర్పాటు చేసినట్లు అధికారులు వెల్లడించారు.

### చిల్లర గురించి ఇక చింత అవసరం లేదు

హైదరాబాద్, సహా పలు నగరాల నుంచి సైతం ప్రజలు పెద్దఎత్తున తరలివస్తారని భావించి విజయవాడ మీదుగా వెళ్లేలా ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసినట్లు అధికారులు వెల్లడించారు. విజయవాడ సహా హైదరాబాద్ బస్టాండ్లలో ప్రయాణికులు ఇబ్బందులు పడకుండా అన్ని రకాల సదుపాయాలను కల్పిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు.

ప్రత్యేక బస్సుల ప్రణాళికను రూపొందించనప్పటికీ అప్పటి కప్పుడు ఊహించని రీతిలో రద్దీ వచ్చినా ఎవరికీ ఇబ్బంది కలగ కుండా ప్రతి డిపో పరిధిలోనూ అదనంగా బస్సులను సిద్ధంగా ఉంచాలని ఆర్టీసీ నిర్ణయించింది. అన్ని జిల్లాల నుంచి విజయ వాడకే 1100 బస్సులు నడిపేలా అధికారులు ప్రణాళిక సిద్ధం చేసుకున్నారు.

బస్సుల్లో చిల్లర సమస్య లేకుండా ఉండేందుకు యూటీఎస్ మిషిన్ల ద్వారా ఫోన్ పే, గుగూల్ పే, సహా క్యూఆర్ కోడ్లను స్కాన్ చేయడం, క్రెడిట్, డెబిట్ కార్డులు, ద్వారా చెల్లింపులు జరిపే ఏర్పాట్లు చేసినట్లు ఆర్టీసీ తెలిపింది.


### ఛార్జీలో 10 శాతం రాయితీ

ప్రత్యేక బస్సుల్లో రాను పోను ముందస్తు రిజర్వేషన్ చేసుకున్న ప్రయాణికులకు ఛార్జీలో 10 శాతం రాయితీని వర్తింపజేయాలని నిర్ణయించింది. అంతే కాకుండా ఈసారి విజయవాడ - హైదరా బాద్, బెంగళూరు మధ్య తిరిగే అన్ని అమరావతి, డాల్ఫిన్ క్రూయిజ్ ఎసీ బస్సుల్లో టికెట్పై 10 శాతం ప్రత్యేక రాయితీ అమలు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ప్రయాణికులంతా ఆర్టీసీ బస్సుల్లో ఎక్కి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు.

శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా తిరుమలకు అత్యధిక సంఖ్యలో భక్తులు వస్తారని అంచనా వేసిన ఆర్టీసీ, ఎవరికీ ఇబ్బంది కలగకుండా అదనపు బస్సులు ఏర్పాటు చేసినట్లు తెలిపింది. ఈ నెల 4 నుంచి 12 వరకు తిరుమల - తిరుపతి మధ్య ప్రతి రోజూ 1930 ట్రిప్పులు తిప్పాలని ఏర్పాటు చేసింది. గరుడ సేవ సహా ఆ తర్వాతి రోజుల్లో ఈ నెల 8, 9 తేదీల్లోనూ 2 వేల 714 ట్రిప్పులను తిప్పేందుకు ఏర్పాట్లు చేసినట్లు ఆర్టీసీ అధికారులు వెల్లడించారు.



ఖాజా నగర్ మసీదు ప్రాంగణంలో హౌసింగ్ కాంప్లెక్స్ ప్రారంభోత్సవం చేసిన వేమిరెడ్డి దంపతులు



కర్నూలు జిల్లా పుచ్చకాయలమాడ గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ఇవ్వటానికి వెళ్లారు. చింతగింజల వెంకటేష్ కుటుంబంతో మాట్లాడాక లేచి వెళుతుంటే.. పాలు తాగండని మొహమాట పెట్టారు. కార్యక్రమాలు లేటవుతుందని చెప్పినా పట్టుబట్టారు. కార్యక్రమ వివరాలు అడిగి కనుక్కొని, సామాన్యుల ఇంట మళ్లీ కూర్చొని, వారు ఆప్యాయంగా ఇచ్చిన పాలు త్రాగిన సిఎం చంద్రబాబు.




తిరుపతి జిల్లాలో మూడు రోజుల పర్యటన నిమిత్తం రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్‌కి జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు తదితర అధికారులు ఘనస్వాగతం పలికారు.

## రజనీకాంత్‌కు స్టెంట్

- రెండు రోజుల్లో డిశ్చార్జ్

**చెన్నై:** సూపర్ స్టార్ రజనీకాంత్‌కు వైద్యులు స్టెంట్ వేశారు. ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. మరో రెండు రోజుల్లో ఆయన ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అవుతారని వెల్లడించాయి. ఐసీయూలో ఉన్న రజనీని. వైద్యులు ఇప్పుడు సాధారణ వార్డుకు తరలించారు.రజనీ ఆరోగ్య పరిస్థితి



బాగానే ఉందని రజనీ భార్య లత తెలిపారు.

గుండెకు రక్తం సరఫరా చేసే ప్రధాన రక్తనాళంలో వాపు వచ్చిందని, దీనికి చికిత్స అందించామని డాక్టర్లు పేర్కొన్నారు. రజనీకాంత్ కు నాన్ సర్జికల్, ట్రాన్స్ క్యాథెటర్ విధానంలో చికిత్స అందించినట్టు ఆ బులెటిన్ లో తెలిపారు. ప్రస్తుతం రజనీకాంత్ ఆరోగ్యం నిలకడగా ఉందని, రెండు రోజుల్లో ఆస్పత్రి నుంచి డిశ్చార్జి అవుతారని వెల్లడించారు.

## 'వారధి'లో వినతులు స్వీకరించిన పురందేశ్వరి

**విజయవాడ, మహానాడు:** భారతీయ జనతా పార్టీ(బీజేపీ) రాష్ట్ర కార్యాలయంలో మంగలవారం వారధి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి.. ఆయా సమస్యలపై అధికారుతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో ఏమన్నారంటే... వివిధ సమస్యలపై మాకు విజ్ఞాపన పత్రాలు అందిస్తున్నారు. సంబంధిత శాఖల అధికారులతో ఫోన్ చేసి మాట్లాడుతున్నాం. భూ సమస్యలు ఎక్కువగా వస్తున్నందున.. ఆయా జిల్లాల కలెక్టర్లకు పంపిస్తున్నాం. బదిలీలు, ఉపాధి అవకాశాలపై కూడా వినతి పత్రాలు ఇస్తున్నారు. ప్రైవేటు సంస్థలకు



అయితే ఫోన్ చేసి చెబుతున్నాం. వారధి అనే కార్యక్రమం ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగానే పనిచేస్తోంది. ఈరోజు కూడా భూ వివాదాలు రాగానే... ఆ జిల్లాల కలెక్టర్లకు పంపించాం.

ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిట్రా శివన్నా నారాయణ, మైనారిటీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు షేక్ బాజీ, వారధి సమన్వయకర్త కిలారు దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ పి ఎఫ్ ఎస్ ప్రాజెక్ట్ ద్వారా మద్యం షాపులకు దరఖాస్తులు

- ఎక్సైజ్, ప్రొహిబిషన్ శాఖ సంచాలకులు ? నిషాంత్ కుమార్
- 3,396 మద్యం దుకాణాలకు లైసెన్సుల జారీకి కసరత్తు ప్రారంభం
- తిరుపతిలో పరిమితంగానే షాపుల ఏర్పాటుకు అవకాశం
- ప్రీమియం స్టోర్‌లపై త్వరలో నిబంధనావళి విడుదల
- అక్టోబర్ 12 నుంచి 2026 సెప్టెంబరు 30 వరకు నూతన మద్యం విధానం

**విజయవాడ,మహానాడు:**

ప్రభుత్వ మద్యం షాపుల విధానానికి స్వస్తి పలుకుతూ రాష్ట్రంలో నూతన మద్యం పాలసీకి నోటిఫికేషన్ను జారీ చేసామని ఎక్సైజ్, ప్రొహిబిషన్ శాఖ సంచాలకులు నిషాంత్ కుమార్ తెలిపారు. రిజర్వేషన్ షాపులు మినహాయించి మొత్తం 3,396 మద్యం దుకాణాలకు లైసెన్సుల జారీకి కసరత్తు ప్రారంభం అయ్యిందన్నారు.

నూతన మద్యం పాలసీ అమలుకు దరఖాస్తులు మూడు విధాలుగా సబ్మిట్ చేయవచ్చని నిషాంత్ కుమార్ తెలిపారు. పూర్తి ఆన్లైన్ విధానంలో డెబిట్, క్రెడిట్ కార్డులతో పాటు నెట్ బ్యాంకింగ్ పేమెంట్ పద్ధతి ద్వారా పూర్తి చేయవచ్చన్నారు. దరఖాస్తు కోసం https://hpfsproject.com ద్వారా వివరాలు నమోదు చేయాలని , సబ్ మిషన్ తదుపరి పేమెంట్ మోడ్ వచ్చినప్పుడు బ్యాంకు కార్డ్స్ ద్వారా పని పూర్తి చేయవచ్చన్నారు.

హైబ్రిడ్ విధానంలో వివరాలు నింపిన తరువాత సి ఎఫ్ ఎంఎస్ ద్వారా ఎస్‌బిఐ నుండి చలానా వినియోగించి దరఖాస్తును సబ్మిట్ చేయాలన్నారు. మూడో పద్దతిలో డీడీ తీసుకుని నేరుగా రాష్టంలోని ఎక్సైజ్ స్టేషన్‌కు వచ్చి అప్లికేషన్ పొందవచ్చని తెలిపారు. డీడీ నంబర్ ఆధారంగా ఎక్సైజ్ అధికారులు వెరిఫై చేసిన తదుపరి వారి రిజిస్ట్రేషన్ పూర్తి అవుతుందన్నారు.

మంగళవారం నుండి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను ప్రారంభించామని, 12వ తేదీ నాటికి ప్రైవేటు మద్యం షాపులు ప్రజలకు అందుబాటులోకి వస్తాయని వివరించారు. రెండేళ్ల కాలపరిమితితో నూతన మద్యం విధానాన్ని ప్రభుత్వం ఖరారు చేయగా, అక్టోబరు 12 నుంచి 2026 సెప్టెంబరు 30 వరకూ ఈ విధానం అమలవుతుందన్నారు.

ఒకే వ్యక్తి ఎన్ని దరఖాస్తులైనా పెట్టుకోవచ్చని అయితే ఒక్కో దరఖాస్తుకు రూ. 2 లక్షలు చొప్పున నాన్ రిఫండబుల్ దరఖాస్తు రుసుము చెల్లించాలని నిషాంత్ కుమార్ వివరించారు. డెబిట్, క్రెడిట్ కార్డుల ద్వారా లేదా బ్యాంకు చలానా ద్వారా దరఖాస్తు



రుసుము చెల్లించవలసి ఉండగా, డీడీ తీసుకుని నేరుగా ఎక్సైజ్ స్టేషన్లలో అందించే వెలుసుబాటు కూడా ఉందన్నారు.

జిల్లా కలెక్టర్ల నేతృత్వంలో ఈ నెల 11న లాటరీ తీసి లైసెన్స్‌లు ఇస్తామని, 12 నుంచి లైసెన్సుదారులు కొత్త దుకాణాలు ఏర్పాటు చేసుకోవచ్చున్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ స్టేట్ బెవరేజస్ కార్పొరేషన్ (ఏపీఎస్బీసీఎల్) నడుపుతున్న ప్రభుత్వ మద్యం దుకాణాల విధానం గడువు సోమవారంతో ముగియగా, కొత్త దుకాణాలు ఏర్పాటు అయ్యే వరకు వీటినే కొనసాగించేలా ఉత్తర్వులు జారీ చేసామని, యధావిధిగా మద్యం అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు.

మద్యం దుకాణాలు ఏర్పాటు చేసే ప్రాంత జనాభాను బట్టి మొత్తం నాలుగు శ్లాబుల్లో లైసెన్సు రుసుములు ఖరారు చేశామని నిషాంత్ కుమార్ తెలిపారు. తొలి ఏడాది పది వేల లోపు జనాభా ఉన్న ప్రాంతాల్లో 50 లక్షలు, 10 వేల నుంచి 50 వేల వరకు 55లక్షలు, 50,001 నుండి 5లక్షల వరకు జనాభా ఉంటే 65లక్షలు, ఐదు లక్షల కంటే ఎక్కువ జనాభా ఉన్న ప్రాంతాల్లో 85 లక్షలుగా లైసెన్సు రుసుమును నిర్ణయించామని, రెండో ఏడాది ఈ రుసుములపై పది శాతం చొప్పున పెంచి వసూలు చేస్తారని తెలిపారు.

ఏటా ఆరు విడతల్లో లైసెన్సు రుసుము చెల్లించవలసి ఉండగా, రిటైల్ వ్యాపారం చేసే లైసెన్సుదారుకు 20 శాతం మేర విక్రయ మార్జిన్ ఉంటుందన్నారు. నగరపాలక సంస్థల్లో మినహా మిగతా చోట్ల మద్యం దుకాణాలను మోడల్ స్టోర్స్‌కు అప్‌గ్రేడ్ చేసుకునేందుకు నూతన విధానంలో అవకాశం కల్పించామని, ఇందుకు ఏడాదికి ఐదు లక్షలు చొప్పున అదనంగా లైసెన్సు రుసుము చెల్లించాలని వివరించారు.ప్రస్తుతం నోటిఫై చేసిన 3,396 మద్యం దుకాణాలకు అదనంగా 12 ప్రీమియం స్టోర్లు ఏర్పాటు చేయనుండగా వీటికి సంబంధించిన విధివిధానాలను విడిగా ఖరారు చేస్తామన్నారు.

విజయవాడ, విశాఖపట్నం, రాజమహేంద్రవరం, కాకినాడ, గుంటూరు, నెల్లూరు, కర్నూలు, కడప, అనంతపురాల్లో వీటిని ఏర్పాటు చేసేందుకు అవకాశం కల్పించామని, ఈ స్టోర్ల కాలపరిమితిపై నిర్ణయం తీసుకోవలసి ఉందని, లైసెన్సు రుసుము ఏడాదికి కోటి రూపాయలు చెల్లించాల్సి ఉంటుందని నిషాంత్ కుమార్ స్పష్టం చేసారు.

**99 రూపాయలకే క్వార్టర్:** మద్యం ధరలను ప్రభుత్వం తగ్గించాలని నిర్ణయించిందని, క్వార్టర్ 99 రూపాయలకే లభించేలా చర్యలు తీసుకున్నామని నిషాంత్ కుమార్ తెలిపారు. గతంలో మద్యంపై పది రకాల పన్నులు విధించగా,ఇప్పుడు వాటిని ఆరుకు కుదించామని, కొత్తగా మాదక ద్రవ్యాల నియంత్రణ సుంకం వసూలు చేయనున్నామని వివరించారు. దీని ద్వారా వచ్చే వంద కోట్లను గంజాయి, డ్రగ్స్ వినియోగంపై ఉక్కుపాదం మోపే చర్యలకు, వ్యసన విముక్తి, కౌన్సెలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ఉపయోగిస్తామన్నారు. గీత కార్మికులకు కేటాయించిన 340 దుకాణాలకు 2, 3 రోజుల్లో విధి విధానాలు ఖరారు చేస్తామని పేర్కొన్నారు. నూతన మద్యం విధానంకు సంబంధించి స్పష్టతతో పలు జిఓలను ప్రజలకు అందుబాటులో ఉంచామన్నారు. తిరుపతి పట్టణంలో పరిమితం గానే షాపుల ఏర్పాటుకు అనుమతి ఉంటుందని నిషాంత్ కుమార్ పేర్కొన్నారు.

తిరుపతి రైల్వేస్టేషన్ నుంచి అలిపిరి వరకు బస్టాండు వరకు లీలామహల్ సర్కిల్, నంది సర్కిల్, విష్ణు నివాసం, శ్రీనివాసం ప్రాంతాల్లో మద్యం దుకాణాల ఏర్పాటుకు అవకాశం లేదన్నారు

### మద్యం షాపులకు దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం

- గడువు ఈ నెల 9

**అమరావతి, మహానాడు:** నూతన మద్యం పాలసీ అమలుకు సంబంధించి మంగళవారం నుండి దరఖాస్తులను స్వీకరించడం ప్రారంభించామని అబ్కారీ శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా తెలిపారు. దీనికి సంభందించిన ఆర్డినెన్స్ జారీ అయ్యిందని, దరఖాస్తులు మూడు విధాలుగా సబ్మిట్ చేయవచ్చన్నారు. పూర్తి ఆన్లైన్ విధానంలో డెబిట్, క్రెడిట్ కార్డుల నుండి పేమెంట్ ఒక విధానం కాగా, బ్యాంకు చలానా ద్వారా రెండో విధానమని తెలిపారు. మూడో పద్దతిలో డీడీ తీసుకుని నేరుగా రాష్టంలోని ఎక్సైజ్ స్టేషన్ ద్వారా అప్లికేషన్ పొందవచ్చని మీనా తెలిపారు. తొమ్మిదో తేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తారన్నారు.

## అప్పుల బాధిత కుటుంబానికి రూ.7 లక్షల ఆర్థిక సాయం

### చెక్కును పంపిణీ చేసిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

**దర్శి, మహానాడు:** మాది రైతు పక్షపాతి ప్రభుత్వం... రైతులను ఆదుకుంటామని తెలుగుదేశం పార్టీ(టీడీపీ) దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. దర్శి నగర పంచాయతీ పరిధి లోని శివరాజనగర్ నకు చెందిన పులి వెంకట్ రెడ్డి అనే రైతు గతంలో అప్పుల బాధతో చనిపోయాడు. బాధిత కుటుంబం విన్నపం మేరకు ప్రభుత్వం ఆర్థిక సాయంగా రూ. 7 లక్షలను మంజూరు చేసింది. ఈ చెక్కును మంగళవారం డాక్టర్ లక్ష్మి పులి వెంకట్ రెడ్డి భార్య పులి సుబ్బరత్తమ్మకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు.



గత ప్రభుత్వం రైతులను పట్టించుకోకుండా దగా చేసింది... సాగుపై కనీస శ్రద్ధ చూపలేదు. నీటి విడుదలలో నిర్లక్ష్యం వహించారు. ఎరువులు, పురుగు మందులు, విత్తనాలు సకాలంలో అందించలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఏడీ బాలాజీ నాయక్, ఏవో బాలకృష్ణ, ఆర్‌బీకే విలెజ్ అసిస్టెంట్ అనూష, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, కౌన్సిలర్లు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
4
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ బుధవారం 02, అక్టోబర్ 2024 ‖

# తెలంగాణ పామ్ ఆయిల్ రైతులకు దసరా కానుక

- రూ.17,043 కు పెరిగిన పామాయిల్ గెలల ధర
- పామాయిల్ రైతుల కుటుంబాలలో ముందే వచ్చిన దసరా పండగ : మంత్రి తుమ్మల



హైదరాబాద్, మహానాడు:

పామాయిల్ రైతులకు అధిక ధరలను అందించి, రాష్ట్రంలో ఆయిల్ పామ్ సాగును లాభసాటిగా చేసి కొత్త రైతులను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో, ముడిపామ్ ఆయిల్ పై దిగుమతి సుంకాన్ని తిరిగి విధించి దేశీయ పామ్ ఆయిల్ రైతులను ఆదుకొనేవిధంగా చర్యలు తీసుకోవాలని ఇటీవల మంత్రి తుమ్మల కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహన్ ను కోరిన విషయం తెలిసిందే.

ఇందుకనుగుణంగా, కేంద్రప్రభుత్వం ఇటీవల ముడి పామాయిల్ పై దిగుమతి సుంకాన్ని 5.5 % నుండి 27.5% కు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. దీనివలన ముడిపామాయిల్ గెలల ధర రూ. 14,392 నుండి అమాంతం రూ. 2651 పెరిగి ప్రస్తుతం రూ. 17,043 చేరుకుంది. పెరిగిన ధరలు ఈ నెల నుంచే అమలులోకి రానున్నాయి.

దీని వల్ల రైతులకు ఈ నెలలో అదనంగా రూ. 12 కోట్లు లబ్ధి చేకూరనుంది. గతంలో ముడిపామ్ ఆయిల్ దిగుమతిపై సుంకం ఎత్తివేయడం వలన ఆయిల్ పామ్ గెలల ధర తగ్గి రైతులు నిరాశ పడడమే కాకుండా, కొత్తగా ఆయిల్ పామ్ వైపు సాగు వేయాలనుకున్న రైతులపై ప్రతికూల ప్రభావం చూపించిందని మంత్రిగారు పేర్కొన్నారు.

ఇది దృష్టిలో ఉంచుకుని, ఇటీవల మన రాష్ట్రానికి విచ్చేసిన కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహన్ కి ఈ విషయంపై మంత్రి తుమ్మలతో పాటు, ఆయిల్ పామ్ రైతులు కూడా ఈ విషయంపై తగిన చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. మంత్రి చొరవతో సెప్టెంబర్ 13 న కేంద్ర ప్రభుత్వం ముడిపామ్ ఆయిల్ దిగుమతిపై సుంకాన్ని 5.5 % నుండి 27.5 % కు పెంచుతూ కేంద్రం ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది.

ప్రస్తుతం రాష్ట్రంలో 44,444 ఎకరాల పామ్ ఆయిల్ తోటల నుండి సాలీన 2.80 లక్షల టన్నుల ఆయిల్ పామ్ గెలల దిగుబడి రావడం జరుగుతుంది.. ఈ ధరల పెరుగుదల వలన 9,366 మంది ఆయిల్ పామ్ రైతులకు లబ్ధి చేకూరుతుందన్నారు.

పామ్ ఆయిల్ దిగుమతిపై భారత ప్రభుత్వానికి సంవత్సరానికి 80 వేల కోట్ల రూపాయల విదేశీమారక ద్రవ్యం ఖర్చవుతుందని, దిగుమతి సుంకాలు విధించడం వలన దేశంలోని పామ్ ఆయిల్ రైతులు, ముఖ్యంగా తెలంగాణ పామ్ ఆయిల్ రైతులు ప్రయోజనం పొందుతారని, అంతేకాకుండా గెలల ధరల పెరుగుదల వలన నూతనంగా రైతులు పామ్ ఆయిల్ వైపు మొగ్గు చూపే అవకాశం ఏర్పడనుందని మంత్రివర్యులు పేర్కొన్నారు.

తెలంగాణ ప్రభుత్వం (31) జిల్లాల్లో ఆయిల్ పామ్ సాగు విస్తరణ చేపట్టేందుకు (14) కంపెనీలకు అనుమతులివ్వడం జరిగిందని, ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రంలో సుమారు 2.23 లక్షల ఎకరాలను ఆయిల్ పామ్ సాగు కిందకు తీసుకురావడమైందన్నారు.

పెరిగిన ధరల నేపథ్యంలో రాష్ట్రంలో చాలా మంది రైతులు పామాయిల్ సాగు వైపు చూసే అవకాశం ఉందని, కావునా ఆయిల్ పాం కంపెనీలు ఇందుకోసం సన్నద్ధం కావాలని మంత్రిగారు కోరారు. పామ్ ఆయిల్ సాగు చేయాలనుకునే రైతుల కోసం పామాయిల్ మొక్కలు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు.

పామాయిల్ రైతుల సంక్షేమం, ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎళ్లవేలలా కృషి చేస్తుందని, ఈ సందర్భంగా మంత్రివర్యులు పేర్కొన్నారు.

# డీజీపీ, సీపీకి సోయి లేదా?

- పోలీసుల కనుసన్నల్లోనే కేటీఆర్ పై దాడి
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే జి.జగదీష్ రెడ్డి



హైదరాబాద్,మహానాడు:

మూసీ పరివాహక ప్రాంతాల భాదితులను కలిసేందుకు వెళ్లిన కేటీఆర్ కాన్వాయ్‌పై దాడి చేశారు. పోలీసుల కనుసన్నల్లోనే పథకం ప్రకారం ఈ దాడి జరిగింది. ట్రాఫిక్ సిగ్నల్‌ను ఆపి కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేసేందుకు పోలీసులు సహకరించారు. కేటీఆర్ కారుపై ఎక్కి దాడికి పాల్పడే ప్రయత్నం చేశారు. వరద భాదితులు, మూసీ నిర్వాసిత భాదితులను పరామర్శించేందుకు వెళ్లిన బిఆర్ఎస్ నేతలపై దాడులు చేశారు. భయపెట్టి పాలన చేయాలని సీఎం రేవంత్ రెడ్డి భావిస్తున్నారు. డీజీపీ,హైదరాబాద్ సీపీ తమ సిన్సియారిటీ నిరూపించుకోవాలి.

మళ్లీ కేసీఆర్ అధికారంలోకి రావడం ఖాయం. అధికారులు ఎలాంటి పాత్ర పోషిస్తున్నారో మేము లిస్ట్ రెడీ చేస్తున్నాం. రేవంత్ రెడ్డి ఎప్పుడూ కాంగ్రెస్ పార్టీతో వుండే వ్యక్తి కాదు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ను స్పెషల్ పర్పస్ వెహికిల్ లా మార్చుకున్నారు. కాంగ్రెస్ పార్టీని పాత నాయకులు రక్షించుకోవాలి.

డీజీపీ,సీపీకి సోయి లేదా? ఖమ్మం పోలీస్ కమీషనర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలాగా పని చేస్తున్నారు. ఖమ్మంలో మాపై దాడి చేసి మా కార్యకర్తలపై కేసులు పెడుతున్నారు దాడులపై చర్యలు తీసుకోకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయి.పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు రక్షణ లేకపోతే ఎట్లా? దమ్ముంటే కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మూసీ నిర్వాసితుల వద్దకు వెళ్లి మాట్లాడాలి మూసీ ప్రణాళిక,డి.పి.ఆర్ ప్రభుత్వం వద్ద ఉందా?

పోలీస్ కమిషనర్ ఆఫీస్ తెలంగాణ భవన్ పక్కనే ఉంది. తెలంగాణ భవన్ పై కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేస్తే కమిషనర్ ఏం చేస్తున్నట్టు ?ఎవరి మీద కేసులు పెట్టారు? పోలీసులు కాంగ్రెస్ దాడులను ఆపకపోతే లా అండ్ ఆర్డర్ అదుపు తప్పుతుంది.పోలీసులు మాకు రక్షణ కల్పించకపోతే మాకు ఏం చేయాలో తెలుసు. ఇకనైనా పోలీసులు తమ భాద్యతలను సక్రమంగా నిర్వర్తించాలి.



# పోస్టులు పెట్టిన వారిని కోర్టుకు ఈడుస్త..

- బీజేపీ ఎంపీ రఘునందన్ రావు

హైదరాబాద్,మహానాడు:

తల్లి, అక్క, చెల్లి మధ్య ఉండే సంబంధం గురించి బీఆర్ఎస్ సోషల్ మీడియా సంస్కారహీనంగా పోస్టులు పెట్టారు.ఒక అక్కకు తమ్ముడిగా ఆమెను అడిగి మరీ నూలు పోగు దండ వేశా. అలాంటి నూలు పోగు దండను ప్రధాని మోడీ వచ్చినప్పుడు కూడా వేశా. అక్కకు జరిగిన అవమానానికి తమ్ముడిగా తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నాను.

అక్కకు మద్దతుగా ఒక వకీలుగా పోస్టులు పెట్టిన వారిని కోర్టుకు ఈడుస్త. పోస్టు పెట్టిన అకౌంట్ డిపి హరీష్ రావు ఫోటో,కేసీఆర్ ఫోటో ఉంది. బీఆర్ఎస్ కు సోషల్ మీడియా మీద నియంత్రణ లేదా.? పోస్టులు పెట్టిన వారు మీ వాళ్ళు అయితే తీసుకొచ్చి పోలీసులకి అప్పగించండి.

మీకు సంబంధం లేని, మీరు జీతం ఇవ్వని వ్యక్తులు అయితే వచ్చి మీరు కూడా కంప్లైంట్ ఇవ్వండి. మెదక్ జిల్లా ఇన్ ఛార్జి మంత్రిగా సురేఖ అక్క వస్తే చేనేత సమస్యలు ఆమె దృష్టికి తీసుకెళ్లేలా నూలు పోగు దండ అడిగి వేశా.బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే వచ్చి నాకు శాలువా కప్పారు. ఇంత సంస్కారహీనంగా, సభ్యత లేకుండా మాట్లాడతారు అనుకోలేదు.

కేటీఆర్, హరీష్ రావు దీనిపై స్పందించి సోషల్ మీడియా ను కంట్రోల్ చేసుకుని క్షమాపణ చెప్పాలి. హరీష్‌రావు ఫోటోలు వాడుకుంటున్నారు అనుకుంటే పోలీసు కంప్లయింట్ ఇవ్వండి. వ్యక్తుల వ్యక్తిత్వ హననం చేయడం మంచిది కాదు. మహిళల మీద బీఆర్ఎస్‌కు గౌరవం లేదు. తెలంగాణ తొలి కేబినెట్‌లో మహిళలకు చోటు ఇవ్వలేదు. నా వల్ల మా అక్కకు కలిగిన అసౌకర్యానికి చింతిస్తూ విచారం వ్యక్తం చేస్తున్నా.

# అష్టావధానం సాహిత్య ప్రక్రియలో గోవింద స్వామి

వీరబ్రహ్మేంద్ర స్వామి ఆత్మప్రభోదంతో తదుపరి మఠాధిపతిగా నియామకం కాబడిన గోవింద స్వామి చక్కగా వేద వేదాంత శాస్త్రాలలో తిరుపతి లోని రాష్ట్రీయ సంస్కృత విశ్వ విద్యాలయంలో శిక్షణ పొందుతున్నారు.



గత వారంలో ప్రొఫెసర్ సచ్చిదానంద మూర్తి ఆధ్వర్యంలో అష్టావధానం సాహిత్య ప్రక్రియలో భాగంగా నిర్వహించిన అష్టవధాన కార్యక్రమంలో వృచ్ఛికుడుగా పాల్గొన్నారు, మంచి ప్రశ్నలు సంధించారు. మంచి ప్రతిభ కనబరిచిన గోవింద స్వామిని ఆహూతులు & విశ్వ విద్యాలయ వైస్ ఛాన్సలర్ అభినందించారు.

ఈ సంవత్సరం చివరలో శృంగేరిలో శృంగేరి మఠాధిశులు శ్రీ భారతీ తీర్థ స్వామి వారి ఆధ్వర్యంలో జరిగే ప్రపంచ స్థాయి భగవద్గీత పోటీలలో పాల్గొనడానికి గోవింద స్వామిని విశ్వ విద్యాలయం ఎంపిక చేసి శిక్షణ ఇస్తున్నారు.

ఆ పోటీలలో ప్రథమ స్థానంలో నిలిచి గోవింద స్వామి వీర బ్రహ్మేంద్ర స్వామి మఠం కీర్తి ప్రతిష్టలు ఇనుమడింప చేయాలనేది మా కోరిక. మఠాధిపతి గా ఉండాలంటే ముందు అనర్గళంగా మాట్లాడగలిగి ఉండాలి.

- శ్రీనివాసులు పాలెపు


(VBSPP వీర బ్రహ్మేంద్ర స్వామి ప్రచార పరిషత్)

# తిరుపతిని కేంద్రపాలిత ప్రాంతంగా ప్రకటించాలి

- ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్

విజయవాడ,మహానాడు:

తిరుపతిని కేంద్రపాలిత ప్రాంతంగా ప్రకటించాలని కోరుతూ ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. తిరుమల లడ్డూ వివాదంపై సీబీఐ విచారణ జరిపించాలని కోరారు. కేవలం 740 మంది క్యాథలిక్స్ ఉండే వాటికన్ సిటీ ప్రత్యేక దేశంగా ఉందని, కోట్లాది మంది భక్తులు వచ్చే తిరుపతిని కేంద్రపాలిత ప్రాంతంగా చేస్తే తప్పేముందని ప్రశ్నించారు. 100 రోజుల కూటమి ప్రభుత్వ పాలన వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే తిరుమల లడ్డూ వివాదాన్ని సీఎం చంద్రబాబు తీసుకొచ్చారని, లడ్డూ నాణ్యతపై జూలై నెలలో ల్యాబ్ రిపోర్ట్ వస్తే, దాని గురించి సెప్టెంబర్ లో మాట్లాడటమేమిటని ప్రశ్నించారు.



లడ్డూ వ్యవహారంపై సుప్రంకోర్టులో జరుగుతున్న విచారణలో, మధ్యంతర ఉత్తర్వులను కోరుతూ పిటిషన్ వేశానని తెలిపారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్ వంటి నేతలు శాంతిభద్రతలకు విఘాతం కలిగేలా మాట్లాడుతున్నారని విమర్శించారు. వీరు లడ్డూ గురించి మాట్లాడకుండా ఆదేశాలు జారీ చేయాలని, తన పిటిషన్ లో కోరానని కేఏ పాల్ తెలిపారు.

# 'పడవలు, లడ్డూ, నటి'. కాదేదీ రాజకీయానికి అతీతం

- ఎక్స్ (ట్విట్టర్) వేదికగా అంబటి రాంబాబు సెటైరికల్ ట్వీట్

విజయవాడ,మహానాడు:

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంపై మాజీ మంత్రి అంబటి రాంబాబు ఎక్స్ (ట్విట్టర్) వేదికగా మరోసారి విమర్శలు గుప్పించారు. 'కాదేది రాజకీయానికి అతీతం' అంటూ సెటైరికల్ ట్వీట్ చేశారు.



"వరదలో పడవలు, లడ్డూ ప్రసాదం, ముంబయి నటి.. కాదేది రాజకీయానికి అతీతం!" అని అంబటి ట్వీట్ చేశారు. భారీ వర్షాల కారణంగా పోటెత్తిన వరదల్లో ప్రకాశం బ్యారేజీ వద్దకు కొట్టుకువచ్చిన పడవలు, తిరుమల శ్రీవారి ప్రసాదం లడ్డూ కల్తీ వ్యవహారం, ముంబయి నటి కాదంబరీ అంశాన్ని ఆయన పరోక్షంగా ప్రస్తావించారు. వీటితో కూటమి నేతలు రాజకీయాలు చేస్తున్నారని సెటైర్లు వేశారు.

# హైదరాబాద్‌లో షిబుయా తరహా ట్రాఫిక్ నియంత్రణ

- జపాన్ ట్రాఫిక్ నియంత్రణలో పాదచారులకు ప్రాధాన్యత
- ప్రతిసారి మూడు వేల మంది దాటే షిబుయా క్రాసింగ్ ఒక అద్భుతం
- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు

(టోక్యో నుంచి సింగరేణి ప్రత్యేక ప్రతినిధి)



మహానగర ట్రాఫిక్ నియంత్రణలో జపాన్ దేశం ఆదర్శప్రాయమని ముఖ్యంగా టోక్యో నగరంలో షిబుయా క్రాసింగ్ ఒక అద్భుతమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు పేర్కొన్నారు. మూడు రోజుల జపాన్ పర్యటనలో భాగంగా ఆయన మంగళవారం సాయంత్రం టోక్యో నగరంలో హచుకో రైల్వే స్టేషన్ వద్ద గల షిబుయా క్రాసింగ్‌ను సందర్శించారు. ఒకేసారిగా 3,000 మంది బాటసారులు ఎటువంటి ఆటంకం లేకుండా రోడ్లు దాటడానికి చేసిన ఏర్పాటును ఆయన పరిశీలించారు. రోజుకు కనీసం 5 లక్షల మంది పాదచారులు ఒక్క చిన్న ప్రమాదం జరగకుండా ఈ రైల్వే మరియు రోడ్డు కూడలి నుండి దాటుతుంటారని, ప్రపంచంలోనే ఇది అతి పెద్ద రక్షణతో కూడిన పాదచారుల క్రాసింగ్ అని ఆయన ప్రశంసించారు. హైదరాబాద్‌లో అత్యంత రద్దీగా ఉండే కూడళ్లలో షిబుయా తరహా ట్రాఫిక్ నియంత్రణ పద్ధతిని అమలు జరపనున్నామని భట్టి విక్రమార్క తెలిపారు. షిబుయా క్రాసింగ్ వద్ద భారత ఎంబసీ అధికారులు అక్కడ వినియోగిస్తున్న అత్యాధునిక సాంకేతికతను ఉప ముఖ్య మంత్రికి వివరించారు.

ఆర్థిక శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు, ఇంధన శాఖ కార్యదర్శి రోనాల్డ్ రోస్, సింగరేణి సిఎండీ ఎన్.బలరామ్ ఈ సందర్శనలో పాల్గొన్నారు.

# ఉషా -సుజనా ఫౌండేషన్ నవలల పోటీ ఫలితాలు విడుదల

విజయవాడ,మహానాడు:

ఉషా–సుజనా ఫౌండేషన్ నిర్వహించిన ప్రతిష్టాత్మక నవలల పోటీ ఫలితాలు ఉషా ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ సరస్వతి కరవది, అసోసియేట్ ఎడిటర్ కట్టా రాంబాబు సోమవారం మధ్యాహ్నం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఉషా మేనేజింగ్ ఎడిటర్ శరత్ చంద్ర మాట్లాడుతూ త్వరలో విజయవాడలో ఉషా బహుమతుల పండుగ పేరుతో కార్యక్రమం నిర్వహించనున్నట్టు తెలిపారు.



గతంలో నిర్వహించిన ఉషా –వెలగపూడి కథ–నవలల పోటీ విజేతలకు, తటవర్తి భారతీ ప్రపంచ స్థాయి కథల పోటీ విజేత లకు, ఉషా –తానికొండ కథల పోటీ విజేతలకు కూడా ఇదే వేదిక పై బహుమతుల ప్రధానం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమం కి ముఖ్య అతిధులు గా విజయవాడ పశ్చిమ నియోజకవర్గం శాసన సభ్యులు సుజనా చౌదరి,ప్రముఖ రాజకీయ వేత్త వెలగపూడి స్మారక బహుమతుల ప్రధాత వెలగపూడి గోపాల్ కృష్ణ ప్రసాద్,తటవర్తి భారతీ స్మారక పోటీల నిర్వాహకులు తటవర్తి నాగేశ్వరావు (యూ.ఎస్.ఏ) తానికొండ నాగయ్య స్మారక పోటీ బహుమతుల ప్రదాత డాక్టర్ తానికొండ దామోదర్ పాల్గొంటారని శరత్ చంద్ర తెలిపారు.వివిధ పోటీలకు బహుమతులు స్పానర్స్ చేసిన నిర్వాహకులకు శరత్ చంద్ర ధన్యవాదాలు తెలిపారు.

### సుజనా నవలల పోటీ విజేతలు వీరే

**50,000బహుమతి పొందిన నవలలు**

1.ఊరేగింపు :సింహ ప్రసాద్
2.అముక్త మాల్యద –ఎనుగంటి వేణుగోపాల్
3.ఊరులేనోళ్ళు –సలీం
4.అవతార్ –చంద్ర శేఖర అజాద్

**25,000 బహుమతి పొందిన నవలలు**

1.తడి ఆరని జ్ఞపకాలు –గంటి భానుమతి
2.పక్షులు ఎగిరి పోయాయి –భాస్కర చంద్ర
3.దుఃఖ భూమి –శీరం శెట్టి కాంతారావు
4.కాల ప్రళయం –యశస్వి జవ్వాది
5.ఓ సీత కథ –ఉగాది వసంత

**15,000 బహుమతి పొందిన నవలలు**

1.డేంజరస్ పాషా–ఆకుండి సాయి రామ్
2.ఆగని జీవితం –రాజా రాంమోహన్ రావ్
3.ది గేమ్ –చిత్ర వెంకటేష్
4.రుద్ర భూమి –గన్నవరపు నరసింహ మూర్తి
5.క్రీటో –చొక్కాపు వెంకట రమణ


**10 వేలు బహుమతి పొందిన నవలలు**

1.ధర్మ సంస్థాప నార్థాయ–మాదా ఆంజనేయులు (శేష చంద్ర)
2.అనగనగా ఒక ఊరు –నూతల పాటి వెంకట రత్న శర్మ
3.జోడీ నెంబర్ 1–మాధవి బైటారు' దేవి తనయ '
4. కళంకం –హుమయూన్ సంఘీర్
5. రంగు రాళ్లు –సుధారామణ పూడిపెద్ది
6. ఏ బర్డ్ ఇన్ ది హ్యాండ్ –డాక్టర్ దారల. విజయకుమారి
7. ఓర్పుకో హద్దు –సి. హెచ్ మీనాక్షి శ్రీనివాస్
8. అధినేత –ఉరిటి సులేఖ
9. ప్రేమంటే ఏమిటీ –జస్తి రమాదేవి
10. పునః జీవన యవనిక – సురేఖ పులి

# పెద్దల పండుగకు 'గాంధీ' గండం

- ఇటు గాంధీ జయంతి.. అటు మహాలయ అమావాస్య

(ఏ.బాబు)



మహాలయ అమావాస్యను పెద్దల పండుగగా భావిస్తారు. ఈ పక్షం రోజులు స్వర్గస్తులైనవారికి తర్పణం చేయడం ద్వారా వారి ఆత్మలు శాంతిస్తాయని భావిస్తారు.

అందుకే తెలుగు రాష్ట్రాలతోపాటు దేశవ్యాప్తంగా పితృ పక్షాలకు ప్రాధాన్యత ఉంది. అయితే ఈసారి పెత్తర అమామాస్య(మహాలయ అమావాస్య) అక్టోబర్ 2వ తేదీన వచ్చింది. ఇదే రోజు గాంధీ జయంతి. పెద్దల పండుగ అంటేనే శక్తికొద్దీ మాంసాహారం, మద్యం ఉంటాయి.

స్వర్గస్తులైనవారికి అవి రెండూ నైవేద్యంగా సమర్పిస్తారు. ఆ తర్వాత ఇచ్చిన వారు పుచ్చుకుంటారు. ఈసారి గాంధీ జయంతి రోజు రావడంతో చాలా మంది ఇబ్బంది పడుతున్నారు. గాంధీ జయంతి రోజు ప్రభుత్వం మద్యం, మాంసం దుకాణాలు తెరవడానికి అనుమతి లేదు. దీంతో ఇప్పుడు పెద్దలకు మద్యం, మాంసం ఎలా అని ఆందోళన చెందుతున్నారు.

**అనుమతికి డిమాండ్..**

గాంధీ జయంతి రోజు మహాలయ అమావాస్య వస్తున్నందున.. ఈసారి మాంసం విక్రయాలకు అనమతి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని పలువురు కోరుతున్నారు. పౌల్ట్రీ ట్రేడర్స్ అసోసియేషన్ మాంసం విక్రయానికి అనుమతి ఇవ్వాలని ప్రభుత్వానికి విన్నవించింది. అయితే ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన రాలేదు. అనాదిగా వస్తున్న సంప్రదాయాన్ని భంగంపర్చడం సరికాదని పలువరు పేర్కొంటున్నారు. కొందరు మంగళవారం నిర్వహించుకోవాలని భావిస్తున్నారు. కొందరు గురువారం పాటించాలని భావిస్తున్నారు.

**బుధవారమే చేయాలంటున్న పండితులు..**

ఇదిలా ఉంటే.. మహాలయ అమావాస్యను బుధవారం రోజే పాటించాలని పండితులు సూచిస్తున్నారు. ఈరోజు పాటిస్తేనే స్వర్గస్తులైనవారి ఆత్మలు శాంతిస్తాయని పేర్కొంటున్నారు. ముందురోజు, లేదా తర్వాతి రోజు పాటించడం వలన ఎలాంటి ఫలితం ఉండదని పేర్కొంటున్నారు. దీంతో కొందరు బ్లాక్ దందాకు తెర తీస్తున్నారు. మద్యం అమ్మకాలు రహస్యంగా సాగించేందకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు.

ఇక మాంసం కూడా షాపుల్లో కాకుండా.. ఇళ్లలో విక్రయించేందుకు చికెన్, మటన్ సెంటర్ల నిర్వాహకులు ప్రయత్నిస్తున్నారు. మహాలయ అమావాస్య నేపథ్యంలో అధికారులు యూడా చూసీ చూడనట్లు ఉండాలన్న ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది.

జనం గుండె చప్పుడు
# మహానాడు
5
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ బుధవారం 02, అక్టోబర్ 2024 ‖

# జగన్ పాలనలో వ్యవస్థలన్నీ నాశనం!

- టీడీపీ జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి లక్ష్మయ్య

**అమరావతి, మహానాడు:** గత పాలకులు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారు... చేయరాని నేరాలు చేశారు. రాష్ట్రాన్ని దోచుకున్నారు. వైసీపీ దౌర్జన్యాలకు పెట్టుబడిదారులు పారిపోయారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు లేకుండా చేశారు. మళ్లీ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ఈ రాష్ట్రానికి పరిశ్రమలు తీసుకొస్తున్నారని తెలుగుదేశం పార్టీ (టీడీపీ) జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి లక్ష్మయ్య అన్నారు. ఈ మేరకు ఆయన మీడియాతో ఏమన్నారంటే..




ఆవు నెయ్యిలో కల్తీ జరిగిందని ల్యాబ్ రిపోర్ట్ పంపించి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడితే సుప్రీంకోర్టు జడ్జికి తప్పనిపించింది. అప్పటి ప్రతిపక్ష నాయకులు చంద్రబాబు నాయుడును ఏ ఆధారాలు లేకుండా 53 రోజులు జైల్లో పెట్టి బెయిల్ ఇవ్వకుండా చేస్తే ఈ జడ్జీలు నిద్రపోతున్నారా? అని ప్రశ్నించారు. నెయ్యి కల్తీ జరిగిందని ఆధారాలు ఉన్నాయి.. స్కిల్ కేసులో ఆధారాలు లేవు. బెయిల్ ఇవ్వకుండా 53 రోజులు జైలు ఎందుకు పెట్టారు? జడ్జీల కూడా ఆత్మవిమర్శ చేసుకోవాలి.. వ్యవస్థలన్నీ నాశనం చేసిన జగన్మోహన్ రెడ్డిని ఏం చేయాలి ప్రజలు ఆలోచించుకోవాలని లక్ష్మయ్య కోరారు.




## రక్షణ శాఖ పార్లమెంటరీ కమిటీలో సభ్యునిగా కేశినేని చిన్ని

**విజయవాడ,మహానాడు:** పార్లమెంటరీ స్థాయీ సంఘాలను పునర్ వ్యవస్థీకరిస్తూ 24 కొత్త కమిటీలను ఏర్పాటు చేసినట్లు లోక్‌సభ సెక్రటరీ జనరల్ తెలిపారు. ఈ వివరాలను లోక్‌సభ సెక్రటరీ జనరల్ ఇటీవల పి.సి. మోడీ విడుదల చేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. వివిధ కమిటీల్లో తెలుగు రాష్టాల నుండి స్థానం దక్కించుకున్నారు. అందులో ముఖ్యంగా విజయవాడ లోక్ సభ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) హెూం శాఖ, రక్షణ శాఖ కమిటీల్లో సభ్యులుగా ఎన్నికయ్యారు.. ఈ విషయాన్ని గెజిట్ ద్వారా తెలియచేసారు.



## సూర్యభగవానుడికి తాకిన భానుడి కిరణాలు

**అరసవల్లి,మహానాడు:** శ్రీకాకుళం జిల్లా అరసవల్లి సూర్యనారాయణ స్వామి మూల విరాట్టును భానుడి కిరణాలు మంగళవారం ఉదయం తాకాయి. ఉదయం 6.05 గంటలకు సూర్య కిరణాలు ధ్వజస్తంభం మీదుగా స్వామిని చేరాయి. ఆ సమయంలో మూలవిరాట్ బంగారు ఛాయలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ దృశ్యాన్ని చూసేందుకు భక్తులు వేకువజాము నుంచే క్యూలైన్లలో బారులుదీరారు.

## నాలుగో నెల ఒకటవ తేదీనే పెన్షన్ల జాతర

- కూటమి ప్రభుత్వంలో అవ్వాతాతల ఆనందం రెట్టింపు
- ఎమ్మెల్యే సత్యానందరావు

**కొత్తపేట,మహానాడు:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగవ నెల పెన్షన్ల పంపిణీ జాతరలా కొనసాగుతోందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు




సత్యానందరావు పేర్కొన్నారు.

ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు తెలుగుదేశం, జనసేన, భాజపా కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఒకేసారి వెయ్యి రూపాయలు పెంచి నాలుగు వేలు ఇచ్చి మాట నిలబెట్టుకున్నామని తెలిపారు.ఒకటవ తారీకునే ఠంచనుగా పెన్షన్లు ఇవ్వడంతో పాటు ఉద్యోగులకు జీతాలు ఇవ్వడంలో ప్రభుత్వం శ్రద్ధ చూపుతుందని అన్నారు.

## చంద్రబాబు రాజకీయ అజ్ఞాని

- ఎక్స్ వేదికగా రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి విమర్శ



**విజయవాడ,మహానాడు:** హిందూమతాన్ని నమ్మడం, వాడుకోవడం ఈ రెండూ వేరు వేరని వైసీపీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. నిజమైన హిందువు దేవుడిని, హిందూ మతాన్ని నమ్ముకుంటాడని, రాజకీయ అజ్ఞాని, చంద్రబాబు లాంటి వెన్నుపోటుదారులు రాజకీయం చేసి లబ్ధి పొందాలనుకునే వాళ్లు దేవుడుని, మతాన్ని వాడుకుంటారని విజయసాయిరెడ్డి విమర్శించారు.

## తనకు వచ్చిన సమాచారంతోనే సీఎం మాట్లాడారు

- బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి

**విజయవాడ,మహానాడు:** తిరుమల లడ్డూ వ్యవహారంలో సీఎం చంద్రబాబుకు వచ్చిన సమాచారంతో ఆయన ప్రకటన చేశారని ఎంపి, బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి అభిప్రాయపడ్డారు.అధికారులతో సమీక్ష చేసుకున్న తర్వాతే తిరుమల లడ్డూ విషయంపై మాట్లాడి ఉంటారని అన్నారు.

ప్రభుత్వాలు తీసుకున్న నిర్ణయాలు ఎలా అమలవుతున్నాయనేది పరిగణలోకి కోర్టు తీసుకుంటుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుని 'మీరు ఎందుకు అలా మాట్లాడారు అని కోర్టులకు అడిగే హక్కు ఉంటుందా అనేది అందరూ ఆలోచన చేయాలి. లడ్డూ విషయంలో న్యాయస్థానంలో కూడా విచారణ జరుగుతుంది. వివిధ సమస్యలపై ప్రజలు విజ్ఞాపన పత్రాలు అందిస్తున్నారని అన్నారు.




## 1.48 కోట్ల రేషన్ కార్డుదారులకు కంది పప్పు, పంచదార

- కిలో కందిపప్పు రూ.67... అర్ధ కిలో పంచదార రూ.17
- రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

**అమరావతి, మహానాడు:** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రేషన్ కార్డుదారులందరికీ కంది పప్పు, పంచదార పంపిణీకి అన్ని ఏర్పాట్లు చేశామని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. ఇందులో భాగంగా కందిపప్పు కిలో, పంచదార అర్ధ కిలో అందిస్తామని తెలిపారు. ఈ పంపిణీ ద్వారా 1,48,43,671 మంది రేషన్ కారుదారులకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. కిలో కందిపప్పు ధర రూ.67, అర్ధ కిలో పంచదార రూ.17గా నిర్ణయించారు. మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ కిలో రూ.163 ధర ఉన్న కందిపప్పును రేషన్ కార్డుదారులకు రూ.67కి అందిస్తున్నాం. రూ.96 సబ్సిడీ ఇస్తున్నాం. కూటమి ప్రభుత్వం పాలన మొదలైనప్పటి నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రజలకు నిత్యావసర సరుకులు అందుబాటు ధరల్లో ఉంచేలా చూడాలని పౌర సరఫరాల శాఖకు దిశానిర్దేశం చేశారు. ఈ క్రమంలో రెండుమార్లు బియ్యం, కందిపప్పు ధరలు తగ్గించేలా చూశాం. రైతు బజార్లు, పెద్ద సంస్థాగత రిటైల్ దుకాణాల్లో కిలో కందిపప్పు దేశవాళీ రకం రూ.150కి, బియ్యం (స్టీమ్డ్ - బీపీటీ/సోనా మసూరి) రూ.48, బియ్యం (పచ్చి - బీపీటీ/సోనా మసూరి) రూ.47కి విక్రయించేలా చూశాం.

ఇప్పుడు రేషన్ కార్డుదారులకు కందిపప్పు, పంచదార కూడా



అందుబాటులోకి తీసుకువచ్చాం. కూటమి ప్రభుత్వం ఉద్దేశం ఒకటే ... ప్రజలకు, పేదలకు నిత్యావసరాలు అందుబాటు ధరల్లోకి తీసుకు రావడమే. అదే విధంగా అనుకోని విపత్తులు సంభవించినప్పుడు సత్వరమే స్పందించి ఆపదలో ఉన్న ప్రజలకు నిత్యవసరాలు ఇచ్చేలా శాఖను సన్నద్ధం చేసింది కూటమి ప్రభుత్వం. ఇటీవల సంభవించిన వరదల సమయంలో బాధితులకు బియ్యం 25 కేజీలు, నూనె 1 లీటరు, పంచదార 1 కేజీ, కందిపప్పు 1 కేజీ, ఉల్లిపాయలు 2 కేజీలు, ఆలుగడ్డ 2 కేజీలు అందించాం" అన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆలపాటి రాజేంద్ర ప్రసాద్‌ను గెలిపించాలి

- ఎమ్మెల్యే గళ్ళా మాధవి

**గుంటూరు, మహానాడు:** ఉమ్మడి కృష్ణ - గుంటూరు జిల్లా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అభ్యర్థిగా పోటీచేస్తున్న మాజీ మంత్రి ఆలపాటి




రాజేంద్ర ప్రసాద్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి పిలుపునిచ్చారు. గుంటూరు జిల్లా టీడీపీ కార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్యే అధ్యక్షతన, ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ తో కలిసి పశ్చిమ నియోజకవర్గ ఎన్డీయే కూటమి నేతలతో విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పట్టభద్రుల ఓటరుగా ఎలా నమోదు చేయాలన్న దాని పై పార్టీ శ్రేణులకు దిశానిర్దశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజులలోనే మరలా ఎమ్మెల్సీ ఎన్నికలను ఎదురుకాబోతున్నాయన్నారు.

ఒక నియంతపై ఎన్ని ఒడిదుడుకులను ఎదురుకొని గెలిచామో, అదే స్ఫూర్తిగా ఈ ఎమ్మెల్సీ ఎన్నికలను గెలవాలని, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్‌గా నమోదుకు కేవలం ఒక నెల రోజులు మాత్రమే మిగిలి ఉంది.. డివిజన్ల వారీగా ఓటర్ నమోదు కార్యక్రమం నిర్వహిస్తాం. ప్రతి డివిజన్ ఎన్డీయే కూటమి అధ్యక్షుడు దీనిని బాధ్యతగా తీసుకోని, అత్యధికంగా ఓటర్లను చేర్పించాలి. ఈ ఎన్నికల నిర్వహణ కోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగే 17 నియోజకవర్గాల్లో గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోనే అత్యధిక పట్టభద్రులు ఉన్న ఏకైక నియోజకవర్గం.


ఈ దృష్ట్యా ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. ఎమ్మెల్సీ ఓటర్ నమోదుపై ఎటువంటి సందేహాలు ఉన్న, నమోదు చేసుకోవాలన్న గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో సంప్రదించమని ఎమ్మెల్యే గళ్ళా మాధవి సూచించారు.

## ఉద్యోగ సంఖ్యలో 7.5% వృద్ధి!

- వికసిత భారత్‌కు తొలి అడుగుకు శుభసూచికం
- ఏపీ బీజేపీ ముఖ్య అధికార ప్రతినిధి లంకా దినకర్

**విజయవాడ, మహానాడు:** 2021-22 సంవత్సరంలో 1.72 కోట్ల మంది తయారీ రంగంలో ఉద్యోగుల ఉండగా, 2022 - 23 సంవత్సరానికి 7.5% వృద్ధితో 1.84 కోట్ల ఉద్యోగులతో అంతకుముందు 12 ఏళ్లలో అత్యధిక వృద్ధిని సాధించడం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పాలనతీరుకు నిదర్శనమని భారతీయ జనతా పార్టీ(బీజేపీ) ముఖ్య అధికార ప్రతినిధి లంకా దినకర్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు.

తయారీ రంగంలో ఉపాధిలో ఈ సానుకూల వృద్ధికి ప్రధాన కారణం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విజన్ ఆత్మనిర్భర్ భారత్, గతి శక్తి యోజన, ఆటోమొబైల్, టెక్స్‌టైల్ పరిశ్రమలలో సంస్కరణలని, కేంద్ర ప్రభుత్వ సానుకూల నిర్ణయాల వల్ల సేవా రంగాలతో పాటు మౌలిక సదుపాయాలు, తయారీ రంగాలకు లభించిన ప్రోత్సాహం కూడా అని తెలిపారు. ఇటీవలి కాలంలో, ఏపీ విద్య, ఐటీ మంత్రి నారా



లోకేష్ మెరుగైన అవకాశాల కోసం యువతలో నైపుణ్యాలను మెరుగుపరచడానికి "స్కిల్ సర్వే" ప్రారంభించారు.

ఈ రకమైన వినూత్న ప్రభుత్వ విధానాలు తయారీ, సేవల రంగాలలో యువతకు ఉపాధి అవకాశాలను మెరుగుపరుస్తాయని తద్వారా వికసిత్ భరత్ సుసాధ్యం అవుతుందని దినకర్ అభిప్రాయపడ్డారు.



## రైల్వే ప్రయాణికులకు గుర్తింపు కార్డు తప్పనిసరి

**విజయవాడ,మహానాడు:** రైలులో ప్రయాణించే వాళ్లు ఇకపై టికెట్‌తో పాటు ఐడీ ప్రూఫ్‌గా తీసుకెళ్లాల్సి ఉంటుంది. ఒక వేళ వేరే ఏ కారణాలతో ఐనా టికెట్ బుక్ చేసుకున్న వ్యక్తి సదరు గుర్తింపు కార్డులు చూపించకపోతే టికెట్ కొననట్టే పరిగణించి చర్యలు తీసుకుంటామని విజయవాడ డివిజన్ అధికారులు హెచ్చరించారు. ముందస్తు అనుమతి లేకుండా టికెట్ల బదిలీలను అడ్డుకోవడానికే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు.

## ప్రజా పాలన కాదు.. రౌడీ రాజ్యం

- కేటీఆర్ కాన్వాయ్‌పై దాడిని ఖండించిన కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవి కుమార్ గౌడ్



**హైదరాబాద్,మహానాడు:** రాష్ట్రంలో నడుస్తున్నది ప్రజాపాలన కాదు.. రౌడీ రాజ్యం నడుస్తున్నదని తెలంగాణ రాష్ట్ర కల్లుగీత కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవి కుమార్ గౌడ్ అన్నారు. మూసీ పరివాహక ప్రాంతాల్లో పర్యటిస్తున్న కేటీఆర్ కాన్వాయ్‌పై కాంగ్రెస్ గుండాలు చేసిన దాడిని తీవ్రంగా ఖండించారు. ప్రజల హక్కులు పూర్తిగా కాలరాసి.. హైడ్రా, మూసీ నది సుందరీకరణ పేరిట లక్షలాది మంది పేద, మధ్య తరగతి ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.





వినుకొండ నియోజకవర్గం బొల్లాపల్లి మండలం, పేర్లపాడు గ్రామంలో 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం మంగళవారం జరిగింది. ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జున రావు, జనసేన నాయకులు నిశంకర్ శ్రీనివాసరావు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## నల్గొండపై బీఆర్ఎస్ విషం!

- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆరోపణ

**హైదరాబాద్, మహానాడు:** నల్గొండపై బీఆర్ఎస్ విషం చిమ్ముతోందని, కేసిఆర్, కేటీఆర్, హరీష్ రావులకు నల్గొండ ప్రజలంటే ఎందుకు అంత కోపం..? మానవత్వం మరిచిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఇలా వ్యవహరించడం తగదని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ఈ మేరకు ఆయన మీడియాతో ఏమన్నారంటే... మూసీ కాలకూట విషంపై అపోహలుంటే మీ మాజీ ఓఎస్డీని అడిగి తెలుసుకోండి. మాది బుల్డోజర్ పాలన కాదు.. ప్రజాపాలన. మూసీ సుందరీకరణతో పాటు శుద్ధీకరణ చేస్తున్నాం. నల్గొండ, రంగారెడ్డి, హైదరాబాద్ ప్రజలు నరకయాతన



పడుతుంటే రాక్షసానందం పొందుతున్న కేసిఆర్ ఫ్యామిలి. నల్గొండ జిల్లా పోరాటాల గడ్డ.. రాజాకార్లు, సీమాంధ్రులతో పోరాడినట్టే మూసీ వ్యతిరేకులతో పోరాడాల్సి వస్తది. మూసీ పై నాది దశాబ్దాల పోరాటం.. నల్గొండ పట్ల అంత అమానవీయత ఎందుకు.. ?

ఈసారి అసెంబ్లీకి కేసిఆర్ వస్తే నల్గొండ సమస్యలపై నిలదీస్తాం. మూసీ ప్రక్షాళన పేరుతో కార్పొరేషన్ ఏర్పాటు చేసి.. కాంగ్రెస్ శాసన సభ్యున్ని ఛైర్మన్ చేసిన కేసిఆర్ ఇప్పుడు ఎందుకు వ్యతిరేకిస్తున్నారు.

మూసీ సుందరీకరణ మాత్రమే కాదు కోట్లమంది బతుకులను కాలుష్యం నుంచి కాపాడే శుద్ధీకరణ. నేను ఇప్పుడు కాదు రెండు దశాబ్ధాలుగా ఫ్లోరైడ్, మూసీ శుద్ధీకరణ మీద పోరాటం చేస్తున్నాను. ప్రధానితో పాటు కేంద్రంలో ఎందరో మంత్రులను కలిసి మూసీ శుద్ధీకరణకు నిధులు కేటాయించాలని వినతులు ఇచ్చా. నేను తిరగని ఇళ్లు లేదు, నేను కేంద్రంలో కలవని నాయకుడు లేడు. వాళ్లు మూసీ బాధితులను తెలంగాణ భవన్ కు పిలిపించుకొని జనతాగ్యారేజీ అని సోషల్ మీడియాలో తిప్పుకుంటున్నరు. మీదీ జనతా గ్యారేజ్ కాదు.. జనాన్ని ముంచే గ్యారేజీ, జనాల్ని వంచించే గ్యారేజీ.. అందుకే మీ కారు గ్యారేజీకి పరిమితమైంది.

జనం గుండె చప్పుడు
# మహానాడు
6
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 02, అక్టోబర్ 2024 ||











## పట్టా భూమిని...రీ సర్వేలో

# గ్రామకంఠం చేసేశారు!

- గ్రామస్థుల వద్ద రూ.3 కోట్ల అప్పుచేసి పరారయ్యాడు
- 38వ రోజు మంత్రి నారా లోకేష్ 'ప్రజాదర్బార్'లో ప్రజల విన్నపాలు
- ప్రజా ప్రభుత్వం ప్రతి ఒక్కరికి అండగా ఉంటుందని మంత్రి భరోసా

**అమరావతి, మహానాడు:** ప్రజా సమస్యల పరిష్కారమే ఏకైక అజెండాగా సాగుతున్న విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ 38వ రోజు 'ప్రజాదర్బార్' కు ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చారు. ఉదయం నుంచే బారులు తీరారు. ఉండవల్లిలోని నివాసంలో మంత్రి లోకేష్ ను స్వయంగా కలిసి తాము ఎదుర్కొంటున్న సమస్యలపై వినతి పత్రాలు అందించారు. ప్రతి ఒక్కరి విజ్ఞప్తిని పరిశీలించిన మంత్రి.. అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఆయా సమస్యల పరిష్కారంపై అప్పటికప్పుడే సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.

### మంగళగిరి నియోజకవర్గం నుంచి వచ్చిన విజ్ఞప్తులు

- గ్రామస్థుల నుంచి రూ.3 కోట్ల వరకు అప్పుగా తీసుకుని పరారైన గొరిజాల శ్రీనివాసరావును అరెస్ట్ చేసి బాధితులకు న్యాయం చేయాలని పెదవడ్లపూడికి చెందిన మాజీ సర్పంచ్ అన్నే చంద్రశేఖర్ మంత్రి నారా లోకేష్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. గ్రామంలో అనేక మంది వద్ద అప్పులు చేసిన శ్రీనివాసరావు.. వాటిని చెల్లించకుండా తప్పించుకునేందుకు పెదవడ్లపూడిని వదిలి కుటుంబంతో సహా గుంటూరుకు మకాం మార్చారని, ఇప్పుడు బెంగుళూరు పరారయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. విచారించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.
- పక్షవాతంతో బాధపడుతున్న తనకు పెన్షన్ మంజూరు చేసి ఆదుకోవాలని మంగళగిరికి చెందిన అక్కల శివశంకరరావు విజ్ఞప్తి చేశారు.
- ఇటీవల సంభవించిన వరదలకు తమ ఇళ్లల్లోకి నీరు చేరి సామగ్రి పూర్తిగా పాడైపోయాయని, నష్టపరిహారం అందించి ఆదుకోవాలని మహానాడు ప్రాంత వాసులు మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం ప్రకటించిన పరిహారం అందలేదని, విచారించి పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.
- రోజువారీ కూలిపనులు చేస్తూ జీవనం సాగిస్తున్న తాను ఇటీవల అనారోగ్యం బారిన పడ్డానని, భర్త కూడా లేని తనకు వితంతు పెన్షన్ మంజూరు చేసి ఆదుకోవాలని ఆత్మకూరు వడ్డెరపాలెంకు చెందిన వేముల సీతమ్మ కోరారు.
- పుట్టుకతో దివ్యాంగురాలినైన తాను ఇంటర్ వరకు చదువుకున్నానని, ఇటీవల తన తల్లిదండ్రుల ఆరోగ్యం క్షీణించడంతో కుటుంబ జీవనం భారంగా మారిందని ఆత్మకూరుకు చెందిన తమ్మిశెట్టి రాధాకీర్తి కన్నీటిపర్యంతమయ్యారు. ఏదైనా ఉద్యోగ అవకాశం కల్పిస్తే.. కుటుంబానికి అండగా ఉంటానని కోరారు.
- లారీ డ్రైవర్‌గా జీవనం సాగించే తనకు రోడ్డు ప్రమాదం కారణంగా రెండు కాళ్లు కోల్పోయానని, ఎలాంటి బీమా పరిహారం అందలేదని మంగళగిరికి చెందిన సమ్మంగి బాలాజి కన్నీటిపర్యంతమయ్యారు. ప్రస్తుతం కుటుంబపోషణ భారంగా మారిందని, ఆర్థిసాయం అందించడంతో ఉపాధి అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

### రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన విజ్ఞప్తులు

- అనకాపల్లి జిల్లా బుచ్చయ్యపేట మండలం కునింపూడిలో తన తండ్రికి చెందిన 1.95 ఎకరాలను ఫోర్జరీ డాక్యుమెంట్లతో గల్లా నాగవెంకట సత్యనారాయణ కబ్జా చేశారని, విచారించి తగిన న్యాయం చేయాలని ఏలూర జిల్లా కోడేలుకు చెందిన ఆదినాగు విజ్ఞప్తి చేశారు.
- డిప్లమో చదివిన ఉద్యోగ అవకాశం కల్పించి ఆదుకోవాలని బాపట్ల జిల్లా వేటపాలెం మండలం పందిళ్లపల్లికి చెందిన టి.శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు.
- వివిధ యూనివర్సిటీల్లో కాంట్రాక్టు, తాత్కాలిక, అకడమిక్ కన్సల్టెంట్ విధానాల్లో పనిచేస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్లకు మినిమమ్ టైం స్కేల్ వర్తింపజేసి, రెగ్యులరైజ్ చేయాలని రాజమండ్రికి చెందిన అడ్ హాక్ టీచర్స్ అసోసియేషన్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు.
- ప్రకాశం జిల్లా కంభం మండలం కందులాపురంలో తమ కుటుంబానికి చెందిన 1.09 ఎకరాల పట్టాభూమిని గత వైసీపీ ప్రభుత్వం నిర్వహించిన రీసర్వేలో గ్రామకంఠంగా నమోదు చేశారని, విచారించి తగిన న్యాయం చేయాలని మార్కాపురానికి చెందిన రాచకొండ లక్ష్మీదేవి ఫిర్యాదు చేశారు. ఇప్పటికే ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్నామని, వెబ్ ల్యాండ్ నుంచి తొలగించిన తమ భూమిని పునరుద్ధరించి క్రయవిక్రయాలకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.
- నెల్లూరు జిల్లా కోటలోని ఎన్ బీకేఆర్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీకి చెందిన ఉపాధ్యాయేతర సిబ్బందికి ట్రిబ్యునల్ తీర్పు అమలుచేయడంతో పాటు సర్వీసులో మరణించిన, రిలీవ్ చేసిన యూనియన్‌లోని ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని సిబ్బంది మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా యూనియన్ లోని సభ్యులపై దాడికి పాల్పడిన నేదురుమల్లి రామ్ కుమార్ నిరంకుశ, అమానుష చర్యలపై విచారించి తగిన న్యాయం చేయాలని కోరారు.

విన్నపాలు, ఫిర్యాదులు పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.






































జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 02, అక్టోబర్ 2024 ||



తెలంగాణ పిసిసి అధ్యక్షుడిగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ని మంగళవారం హైదరాబాదులోని ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన టిఎస్ టిపిసి మాజీ చైర్మన్ దేవరి మల్లప్ప



కొవ్వూరు టౌన్‌లో పలు చోట్ల పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కొవ్వూరు నియోజకవర్గం శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు



అన్న క్యాంటీన్ నిర్వహణకు ఎన్ వి విఎస్ ఫౌండేషన్ సభ్యులు 5 లక్షల రూపాయలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు అందజేశారు.

# కృష్ణలంకలో స్టేడియం

- ఎంపీ శివనాథ్, ఎమ్మెల్యే గద్దె

విజయవాడ, మహానాడు: కృష్ణలంకలోని పొట్టి శ్రీరాములు మున్సిపల్ హైస్కూల్ పక్కన ఉన్న గ్రౌండ్లో స్టేడియం నిర్మాణానికి కృషి చేస్తున్నట్టు ఎం.పి కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామమోహన్ వెల్లడించారు. తూర్పు నియోజకవర్గ పరిధిలోని 21వ డివిజన్లోని కృష్ణలంక పొట్టిశ్రీరాములు హైస్కూల్లోని గ్రౌండ్, వాకింగ్ ట్రాక్, ఇండోర్ స్టేడియంలను మంగళవారం ఉదయం పరిశీలించారు. ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ గ్రౌండ్ను



పరిశీలించి శుభ్రం చేయాల్సిందిగా అధికారులను ఆదేశించామని చెప్పారు. అంచనాలు రూపొందించి ఇవ్వాలని ఆదేశించారు. ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ ఇక్కడ ఎలిమెంటరీ, హైస్కూల్, జూనియర్ కళాశాల ఉన్నాయని, ఈ విధంగా అన్ని స్థాయి విద్యాసంస్థలు ఒకే చోట పక్కనే ఇండోర్ స్టేడియం కూడా ఉందని, ఈ విధంగా జిల్లాలో ఎక్కడా లేవని చెప్పారు. పక్కనే దాతలు ఇచ్చిన ఏడు ఎకరాల గ్రౌండ్ ఉందని, దానిని క్రికెట్ స్టేడియంగా అభివృద్ధి చేసుకుంటే బాగుంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో గౌరిపర్తి నామేశ్వర రావు, వేములపల్లి రంగారావు, పోతిరెడ్డి రమణ, పెరుమాళ్ళ గురునాథం, నిమ్మల జ్యోతిక, కేశనం భావన్నారాయణ, కొడాలి సాయిబాబు, నిమ్మల దుర్గారావు, పుప్పాల సుబ్బారావు, తదితరులు ఉన్నారు.



శింగనమల నియోజకవర్గం, బుక్కరాయసముద్రం మండలంలోని చెన్నంపల్లి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల డబ్బులు పంపిణీ కార్యక్రమానికి నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ హాజరయ్యి పింఛన్ దారుల ఇంటింటికి వెళ్లి, ఎన్టీఆర్ భరోసా పింఛన్ల డబ్బులు పంపిణీ చేశారు.



21వ డివిజన్లో ఫించనుదారులకు నగదు అందచేసిన విజయవాడ ఎమ్మెల్యే గద్దె రామమోహన్



ఇంద్రకీలాద్రిపై కొలువైఉన్న శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో ఈ నెల 3వ తేదీ నుండి జరగనున్న దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలకు గౌరవనీయులైన విజయవాడ నగర పశ్చిమ శాసనసభ్యులు వై.సుజనా చౌదరిని ఆలయ ఈవో కె ఎస్ రామరావు ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏకి వేదపండితుల ఆశీర్వదించనం కల్పించి, అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, చిత్రపటంను అందించారు.







# స్కిల్ సెన్సస్ ఆరంభం!

- పైలట్ ప్రాజెక్టుగా ఎంపికైన మంత్రి లోకేష్ నియోజకవర్గం
- ఇంటింటికీ తిరిగి నైపుణ్య గణన చేస్తున్నయంత్రాంగం
- ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు ఎంతో ఉపయోగం

మంగళగిరి, మహానాడు: దేశంలోనే తొలిసారిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టనున్న స్కిల్ సెన్సస్ పైలట్ ప్రాజెక్టుకు మంగళగిరి ఎంపికైంది. దీంతో ఈ నియోజకవర్గం నుంచి గణన ఆరంభమైంది. పైలట్ ప్రాజెక్టుగా మంగళగిరి అసెంబ్లీ నియోజక వర్గంతోపాటు తుళ్లూరు మండలంలో స్కిల్ సెన్సస్ మంగళవారం చేపట్టారు. మంగళగిరి నియోజకవర్గంలో 1,35,914 గృహాలు, తుళ్లూరు మండలంలో 25,507 గృహాలు కలిపి మొత్తం 1,61,421 కుటుంబాల నుంచి 675 మంది ఎన్యుమరేటర్లు స్కిల్ సెన్సస్ చేపట్టారు. గ్రామసచివాలయాలు, స్కిల్ డెవల్ మెంట్ శాఖ, సీడాప్, న్యాక్ విభాగాల సిబ్బంది స్కిల్ సెన్సస్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని స్కిల్ డెవలప్ మెంట్ హెడ్ క్వార్టర్ నుంచి పర్యవేక్షిస్తున్నారు. పైలట్ ప్రాజెక్టులో ఏమైనా లోపాలు గమనిస్తే సరిదిద్ది రాష్ట్రవ్యాప్తంగా స్కిల్ సెన్సస్ ప్రక్రియను ప్రారంభిస్తారు.

యువతలో నైపుణ్యాలను గుర్తించి, అవసరమైన నైపుణ్యాభివృద్ధి అందించడం ద్వారా మెరుగైన ఉద్యోగావకాశాలు కల్పించడం స్కిల్ సెన్సస్ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యం. ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం ఈ దిశగా ఒక్కో అడుగు ముందుకు వేస్తోంది.

పరిశ్రమలతో ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీల అనుసంధాన ప్రక్రియ, ఐటీఐ కాలేజీల్లో ఉద్యోగాల కల్పన లక్ష్యంగా, శిక్షణ, నియోజకవర్గాల వారీగా ప్రతి నెలా జాబ్ మేళా నిర్వహణ చేపట్టి ఉద్యోగాలు కల్పించనున్నారు. ఎంత మంది నిరుద్యోగులున్నారు, వారి నైపుణ్యాలు ఏంటి?, వారు ఏ వయస్సు వారు, ఏ ప్రాంతంలో ఉద్యోగం-ఉపాధి కోరుకుంటున్నారో అనే అంశాలు స్కిల్ సెన్సస్ ద్వారా సేకరించి...వీరందరికీ మెరుగైన ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే బృహత్తర కార్యక్రమం తొలి అడుగు తన మంగళగిరి నియోజకవర్గంని ఎంపిక చేసుకున్నారు ఐటీ, ఎలక్ట్రానిక్స్, మానవవనరుల శాఖా మంత్రి లోకేష్. స్కిల్ సెన్సస్ ఆరంభం కావడంతో నిరుద్యోగుల్లో ఉపాధి ఆశలు చిగురిస్తున్నాయి.


# నేడు సీఎం చంద్రబాబు పర్యటన విజయవంతం చేయండి

- ఉన్నతాధికారులతో మంత్రి నారాయణ సమీక్ష

మచిలీపట్నం, మహానాడు:

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేడు బందరులో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో పాల్గొంటున్నారని ఈ కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ కోరారు. ఈ మేరకు మంత్రి మంగళవారం కృష్ణా జిల్లా అధికారులు, మచిలీపట్నం మున్సిపాలిటీ అధికారులతో సమావేశమయ్యారు. అక్టోబర్ రెండో తేదీ గాంధీ జయంతి రోజు నిర్వహించే స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు మచిలీపట్నం రానున్నారు. నగరంలో పలు చోట్ల ముఖ్యమంత్రి పర్యటన ఉంటుంది. దీనికి సంబంధించిన ఏర్పాట్లను మంత్రి పొంగూరు నారాయణ పరిశీలించారు. మంగళవారం మధ్యాహ్నం మచిలీపట్నం వచ్చిన మంత్రి.... ముందుగా ఆర్ అండ్ బి అతిథి గృహంలో పురపాలక శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులతో సమావేశమయ్యారు.

మచిలీపట్నం మున్సిపల్ కార్పొరేషన్ లో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సీఎంకు వివరించాల్సిన అంశాలపై చర్చించారు. అక్కడి నుంచి నేషనల్ లా కాలేజీలో సీఎం హెలికాప్టర్ కోసం



ఏర్పాటు చేస్తున్న హెలిపాడ్ ను పరిశీలించారు. అక్కడి నుంచి కళాశాల బయట సీఎం పాల్గొనే కార్యక్రమం ఏర్పాట్లు పరిశీలన తర్వాత డంపింగ్ యార్డు ను మంత్రి పరిశీలించారు. ఆ తర్వాత టీటీడీ కల్యాణ మండపంలో సీఎం పాల్గొనే కార్యక్రమం ఏర్పాట్లు పరిశీలించారు. ఇక్కడ సీఎం చంద్రబాబు సఫాయి కర్మచారి పారిశుద్ధ్య కార్మికులతో ముఖాముఖి తర్వాత వారికి దుస్తులు, పారిశుద్ధ్యం కోసం వినియోగించే రక్షణ పరికరాలు అందజేస్తారు. ఆయా ప్రాంతాల పరిశీలన తర్వాత మంత్రి కలెక్టర్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో సీఎం పర్యటన ఏర్పాట్లపై అధికారులతో చర్చించి పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ



డైరెక్టర్ హరి నారాయణన్, మెప్మా ఎండీ తేజ్ భరత్, పట్టణ ప్రణాళికా విభాగం డైరెక్టర్ విద్యుల్లత,

కలెక్టర్ డీకే బాలాజీ, జాయింట్ కలెక్టర్, ఎస్పీ గంగాధర్ రావు తో పాటు మచిలీపట్నం నగరపాలక సంస్థ అధికారులు పాల్గొన్నారు.సమీక్ష తర్వాత మంత్రి మీడియాతో ఏమన్నారంటే..

స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో పాల్గొనేందుకు సీఎం చంద్రబాబు మచిలీపట్నం వస్తున్నారు. నగరంలో సీఎం పలు ప్రాంతాలను పరిశీలించనున్నారు. ముందుగా హెలికాప్టర్‌లో ఉండవల్లి నివాసం నుంచి నేరుగా నేషనల్ లా కాలేజీ లో ఏర్పాటు చేసిన హెలిపాడ్ వద్ద సీఎం చంద్రబాబు చేరుకుంటారు. అక్కడే కళాశాల బయట భారీగా విద్యార్థులు తో ఏర్పాటు చేసిన స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొని. అక్కడి నుంచి డంపింగ్ యార్డు ను పరిశీలించిన తర్వాత టీటీడీ కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొంటారు.

మచిలీపట్నం కార్పొరేషన్‌లో గత టీడీపీ ప్రభుత్వంలో అమృత్ - 1 స్కీం ద్వారా 36 కోట్లతో ఇంటింటికీ రక్షిత నీరు అందించేలా కుళాయి కనెక్షన్లు ఇచ్చామని, అమృత్ 2.0 లో 71 కోట్లతో పనులు చేయాల్సి ఉన్నప్పటికీ గత ప్రభుత్వం పట్టించుకోలేదు. అమృత్ పథకానికి రాష్ట్ర ప్రభుత్వ వాటా ఇవ్వకపోవడంతో పనులు ముందుకు సాగలేదన్నారు. 2020 వ సంవత్సరంలో 2290 కోట్ల నిధులను కేంద్రం కేటాయించినప్పటికి రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన 30 శాతం నిధులు ఇవ్వకపోవడం తో కేంద్రం నిధులు మంజూరు చేయలేదు. ఈ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కేంద్రం తో మాట్లాడి నిధులు విడుదల



చేయించాం. పనులు వేగంగా జరుగుతున్నాయి. వచ్చే 6 నెలల్లో అన్ని పెండింగ్ పనులు పూర్తి చేస్తాం. వచ్చే రెండేళ్లలో రాష్ట్ర వ్యాప్తంగా ఇంటింటికీ రక్షిత నీరు అందించేలా కుళాయి కనెక్షన్లు అందిస్తాం.

## పార్టీలకతీతంగా అక్రమ కట్టడాల విషయంలో ముందుకెళ్తాం

రాష్ట్రంలో వరద నీటి కాలువల ఆక్రమణల ద్వారా ప్రజలకు అనేక ఇబ్బందులు వస్తున్నాయి. బుడ మేరు ఆక్రమణల తోనే విజయవాడకి భారీ వరదలు వచ్చాయి. అందుకే ఆపరేషన్ బుడమేరు చేపట్టాం.. రాబోయే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా ఆపరేషన్ బుడమేరు తరహాలో అక్రమ కట్టడాల పై ముందుకెళ్తామన్నారు. ప్రభుత్వ స్థలాలు, చెరువులు ఆక్రమించిన వారు స్వచ్ఛందంగా ఖాళీ చేయాలని సూచించారు. అక్రమ కట్టడాల విషయంలో ఏ పార్టీ వారైనా, ఎంతటి గొప్పవారైనా ఉపేక్షించం. అక్రమ నిర్మాణాల్లో నివాసం ఉండే పేదలకు ప్రత్యామ్నాయం చూపించిన తర్వాత వాటిని కూల్చివేస్తాం. ఏ పేదవారిని ఇబ్బంది పెట్టం. అలాంటి వారికి టిడ్కో ఇళ్ల వంటి ప్రత్యామ్నాయం చూపిస్తాం.. పేదల ను సంతృప్తి పరిచిన తర్వాతనే ముందుకెళ్తాం. ప్రతిపక్ష హోదా లేని వైసీపీ కి విమర్శలకు అవకాశం ఇవ్వకుండా అక్రమ కట్టడాల విషయంలో ముందుకెళ్తాం.

# గ్రీవెన్స్‌ను జీరో స్థాయికి తీసుకురావాలి

- ప్రజలను పదే పదే ప్రభుత్వ కార్యాలయాలకు తిప్పుకోవద్దు
- ఈ నెల చివరి నాటికి ఫ్రీ హోల్డ్ భూముల వెరిఫికేషన్ పూర్తి చేయాలి
- చట్టవిరుద్ధంగా చేసిన ఫ్రీ హోల్డ్ భూములపై న్యాయ సలహా
- పొలాలతోపాటు ఇళ్లకు కూడా జియో ట్యాగింగ్
- త్వరలోనే రెవిన్యూ సదస్సులు
- వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్లతో మంత్రి అనగాని సత్యప్రసాద్



మంగళగిరి, మహానాడు: తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజల సమర్పించిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు జీరో స్థాయికి తీసుకురావాలని కలెక్టర్లకు రాష్ట్ర రెవిన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆదేశించారు. తమ అర్జీల పరిష్కారం కోసం ప్రజలను పదే పదే ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిప్పించుకోవద్దని హితవు పలికారు. మంగళగిరిలోని సీసీఎల్ఏ కార్యాయలంలో మంగళవారం జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో మంత్రి అనగాని సత్యప్రసాద్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలన్నారు. ప్రతి సోమవారం అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో గ్రీవెన్స్ దే నిర్వహించాల్సిందేనని, అధికారులంతా ఆ రోజు కార్యాలయాల్లో ఉండాల్సిందేనని, వచ్చిన గ్రీవెన్స్‌ను ప్రభావవంతంగా పరిష్కరించాలని ఆదేశించారు. పంట పొలాలకు మాత్రమే కాక త్వరలో ఇళ్లకు, ఇంటి స్థలాలకు కూడా జీయో ట్యాగింగ్ ను తీసుకువస్తామని చెప్పారు. దీని వల్ల భూముల యాజమాన్య హక్కులకు సంబంధించి వివాదాలు తగ్గుముఖం పట్టే అవకాశముందన్నారు.

త్వరలోనే రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తామని, ఏక కాలంలో రెవిన్యూ సదస్సులతోపాటు రీసర్వేలో జరిగిన పొరపాట్లను కూడా సరి చేయాల్సి ఉందన్నారు. పార్టీ ఎమ్మెల్యేలు, నేతలకు కలెక్టర్లు తగిన గౌరవం ఇవ్వాలని, వారు తెచ్చిన సమస్యలను నిబంధనలకు అనుగణంగా ఉంటే వెంటనే పరిష్కరించాలని, పొలిటికల్ గవర్నెన్స్ కూడా చాలా ముఖ్యమని కలెక్టర్లకు సూచించారు.

ఈనెల చివరి నాటికి ఫ్రీ హోల్డ్ భూముల వెరిఫికేషన్ పూర్తి

ఈ నెల చివరి నాటికి ఫ్రీ హోల్డ్ భూములపై వెరిఫికేషన్ పూర్తి చేయాలని ఈ సమీక్షలో నిర్ణయించారు. గత ప్రభుత్వంలో అసైన్డ్ భూములను చట్ట విరుద్ధంగా ఫ్రీ హోల్డ్ చేసి కొంత మంది అనుచిత లబ్ధి పొందారని ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో కూటమి ప్రభుత్వం ఫ్రీ హోల్డ్ భూములను వెరిఫై చేయాలని నిర్ణయించిన సంగతి తెలిసిందే. మొత్తం 13,59,804 ఎకరాలను ఫ్రీ హోల్డ్ చేయగా ఇప్పటి వరకు 4,17,640 ఎకరాలను వెరిఫై చేశారు. ఇందులో నిబంధనలకు విరుద్ధంగా 91,739 ఎకరాలను ఫ్రీ హోల్డ్ చేశారు. అలాగే ఫ్రీ హోల్డ్ చేసిన భూముల్లో ఇప్పటి వరకు 25,230 ఎకరాలను రిజిస్టర్ చేయగా అందులో నిబంధనలకు విరుద్ధంగా 4,245 ఎకరాలను రిజిస్టర్ చేశారు. అయితే ఈనెల చివరి నాటికి ఫ్రీ హోల్డ్ భూముల వెరిఫికేషన్ మొత్తం పూర్తవ్వాలని మంత్రి అనగాని ఆదేశాలు ఇచ్చారు. అదే విధంగా నిబంధనలకు విరుద్ధంగా చేసిన ఫ్రీహోల్డ్ భూములపై న్యాయ సలహా తీసుకోవాలని నిర్ణయించారు.

## అర్జీల పరిష్కారంలో జాప్యంపై సిసోదియా సీరియస్

అర్జీల పరిష్కారంలో జరుగుతన్న జాప్యంపై రెవిన్యూ శాఖ స్పెషల్ సీఎస్ ఆర్పీ సిసోదియా సీరియస్ అయ్యారు. రెవిన్యూ శాఖా మంత్రి కార్యాలయం నుండి 1414 అర్జీలు పరిష్కారం కోసం కలెక్టర్లకు పంపగా కేవలం 16 అర్జీలకు మాత్రమే తిరిగి సమాధానం రావడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎంవో నుండి గానీ, రెవిన్యూ మంత్రి కార్యాయలం నుండి గానీ, తన కార్యాలయం నుండి గానీ వచ్చిన అర్జీలకు సరైన సమయంలో స్పందించకుంటే ఆయా కలెక్టర్లపై తగు చర్యలు ఉంటాయని అన్నారు. ఈ మూడు కార్యాలయాల నుండి ఏ సమాచారం అడిగినా వెనువెంటనే స్పందించాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో రెవిన్యూ శాఖ స్పెషల్ సీఎస్ఆర్పి సిసోదియా, సీసీఎల్ఏ జయలక్ష్మి, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ ఐజీ శేషగిరి బాబు, ఇతర రెవిన్యూ శాఖ అధికారులు పాల్గొన్నారు. ఫ్రీ హోల్డ్ భూముల వెరిఫికేషన్, రిజిస్టర్ అయిన ఫ్రీ హోల్డ్ భూముల వెరిఫికేషన్, ప్రజల నుండి వచ్చిన అర్జీలకు పరిష్కారం, సుమోటో క్యాస్ట్ వెరిఫికేషన్ అంశాలపై కలెక్టర్లతో మంత్రి అనగాని సత్యప్రసాద్ సమీక్ష నిర్వహించారు.


జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 02, అక్టోబర్ 2024 ||

## మంత్రి నిమ్మల దృష్టికి 'నరసరావుపేట' సమస్యలు

● వినతి పత్రం అందించిన ఎమ్మెల్యే చదలవాడ



**వెలగపూడి, మహానాడు:** వెలగపూడి సచివాలయంలో జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడును మంగళవారం నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గానికి సంబంధించిన పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్ళి, పరిష్కారానికి కృషి చేయాలని వినతి పత్రం అందించారు. అనంతరం ఎమ్మెల్యే అరవింద బాబు నిమ్మలతో మాట్లాడుతూ రాష్ట్రంలో 100 రోజుల ఎన్డీఏ పాలన పట్ల ప్రజలు సంతృప్తిగా ఉన్నారని ప్రజలు సంతోషంగా చెబుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో సైకో జగన్ రెడ్డి పాలన పోయి రామరాజ్యం లాంటి చంద్రన్న పాలన వచ్చిందని, ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమానికి వెళ్ళినప్పుడు ప్రజలు సాదరంగా ఆహ్వానించడం గర్వించదగ్గ విషయమన్నారు.





### చంద్రబాబు సర్కార్
## మరో కీలక నిర్ణయం!

**అమరావతి, మహానాడు:** ఎన్డీయే ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే వైసీపీ ప్రవేశపెట్టిన పలు పథకాల పేర్లలో మార్పులు తీసుకొస్తున్న సంగతి తెలిసిందే. తాజా మరో పథకం పేరును మార్చింది. వైసీపీ ప్రభుత్వం చిరు వ్యాపారుల కోసం ప్రవేశపెట్టిన జగనన్న తోడు పథకం పేరును కూటమి ప్రభుత్వం మార్చింది. ఆ పథకానికి 'చిరు వ్యాపారులకు సున్నా వడ్డీ రుణాలు'గా పేరు మార్చేసింది. ఈ పథకం ద్వారా చిరు వ్యాపారులకు రూ.10 వేల రుణసాయం అందించనుంది.

## క్రీడాపోటీలు ప్రారంభించిన ఎమ్మెల్యే కన్నా

**సత్తెనపల్లి, మహానాడు:** సత్తెనపల్లి రూరల్ మండలం, పెద మక్కెన గ్రామంలో స్కూల్ గేమ్స్ అండర్ 19 సెపక్ తక్రా పోటీలు జ్యోతి ప్రజ్వలన చేసి సత్తెన



పల్లి నియోజకవర్గ శాసనసభ్యుడు కన్నా లక్ష్మీనారాయణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న ప్రభుత్వ అధికారులు రాష్ట్ర జిల్లా నియోజకవర్గ మండల గ్రామ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### పింఛన్ల పంపిణీ

రాష్ట్ర ప్రభుత్వం సూచనల మేరకు మంగళవారం ఉదయం సత్తెనపల్లి రూరల్ మండలం పెదమక్కెన గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు ఇంటి ఇంటికి వెళ్లి



ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ పంపిణీ చేశారు. అలాగే గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు.

## కేంద్రం అందించే పథకాలు వినియోగించుకోవాలి

● జిల్లా సభ్యత్వ పరిశీలకుడు పాలపాటి రవికుమార్

**గుంటూరు, మహానాడు:** అరండల్‌పేట 15వ లైన్‌లోని ఎస్సీ మోర్చా కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ(బీజేపీ) గుంటూరు జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షుడు డాక్టర్ ధారా అంబేద్కర్ ఆధ్వర్యంలో పార్టీ సభ్యత నమోదు



కార్యక్రమం జరిగింది.

ముఖ్య అతిథిగా జిల్లా సభ్యత్వ పరిశీలకుడు పాలపాటి రవికుమార్ హాజరై, ఏమన్నారంటే.. దేశ ప్రజలందరూ కేంద్రంలో నరేంద్ర మోడీ నాయకత్వం మూడోసారి కోరుకొని అధికారం ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందరూ సద్వినియోగం చేసుకోవాలి. బిజెపిలో పెద్ద ఎత్తున సభ్యత్వాలు చేపట్టాలి. జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షుడు ధారా అంబేద్కర్ మాట్లాడుతూ అంత్యోదయ సిద్ధాంతం ఆధారంగా సమాజం లోని అట్టడుగు స్థాయికి సంక్షేమ పథకాలు చేరుతున్నాయని రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అన్ని చేరువయ్యే విధంగా పార్టీ కార్యకర్తలు కృషి చేస్తున్నారని అన్నారు.

భవిష్యత్తులో సభ్యత నమోదు కార్యక్రమం పెద్ద ఎత్తున చేపడుతామని అన్నారు. నరేంద్ర మోడీ జన్మదిన పురస్కరించుకొని 'సేవ పట్వాడా' కార్యక్రమంలో భాగంగా పేదలకు కూరగాయలు, బిస్కెట్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు చెరుకూరు తిరుపతిరావు, చరక కుమార్ గౌడ్, సీనియర్ నాయకులు భగవాన్ దాస్, రాష్ట్ర మీడియా కోకన్వీనర్ వెలగలేటి గంగాధర్, జల్ది మోహన్, జిల్లా ఆర్టిఐ సెల్ కన్వీనర్, బూసి స్టాలిన్ బాబు, కొరివి నాగరాజు, మహిళా నాయకులు రమణ, దుర్గ, నాలుగో మండలం ప్రధాన కార్యదర్శి పెద్దింటి చైతన్య, తదితరులు పాల్గొన్నారు.







## అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్

● డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

**దర్శి, మహానాడు:** ఎన్డీయే ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తోందని, ఇందులో భాగంగానే సరైన సమయానికి పింఛన్లు పంపిణీ చేస్తోందని దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ (టీడీపీ) ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. ఈ మేరకు ఆమె దర్శి మండలం, చెరుకుంపాలెంలో మంగళవారం జరిగిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని, మాట్లాడారు. మన ప్రభుత్వం-ప్రజా ప్రభుత్వం అంటూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, యువనేత, విద్యాశాఖ మంత్రి లోకేష్ ప్రజల కోసం నిరంతరం పరితపిస్తూ ప్రజా ప్రభుత్వంగా ముందుకు తీసుకువెళుతున్నారన్నారు. అర్హులకై ప్రతి ఒక్కరికీ పింఛన్ మంజూరు చేస్తామన్నారు. గత వైసీపీ పాలకులు రాష్ట్రంలో విధ్వంసకర పరిస్థితులు సృష్టించి, ప్రజలను భీతికొల్పారని విమర్శించారు.

రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టివేశారని, ప్రశ్నిస్తే కేసు పెట్టేవారని దుమ్మెత్తిపోశారు. ఇప్పుడా గతి లేదని, అనుభవజ్ఞులు, ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి ప్రదాత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు.. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సహకారంతో రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభం నుంచి గట్టెక్కించేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రజలకు పెంచిన పెన్షన్ లు ప్రతి నెల ఒకటో తేదీ ఇంటిది వద్దకు వచ్చి పంపిణీ చేస్తున్నారంటే కూటమి ప్రభుత్వ పాలన ఎలా ఉందో మీ అందరికీ అర్థమవుతోందన్నారు. వంద రోజుల పాలనలో అనేక ప్రజా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడంతో పాటు బెజవాడ తుపాను విపత్తును ఎదుర్కొన్న జన రంజక పాలకుడు చంద్రబాబు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ యువనేత డాక్టర్ కడియాల లలిత్ సాగర్, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, ఎంపీడీవో రఫా, రెవిన్యూ, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.







### అభివృద్ధి, సంక్షేమం
## కూటమి ప్రభుత్వ లక్ష్యం

● మంత్రి సవిత

**పెనుకొండ, మహానాడు:** రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం ఎన్డీయే కూటమి ప్రభుత్వ లక్ష్యమని బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత అన్నారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా శ్రీసత్యసాయి జిల్లా, పెనుకొండ నియోజవర్గం పెనుకొండ మున్సిపాలిటీ పరిధిలోని 12, 13వ వార్డుల్లో మంగళవారం జరిగిన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫించన్ దారులతో మంత్రి సవిత మాట్లాడారు. చంద్రన్న ప్రభుత్వం ఎలా ఉంది? ఫించన్ ఎంత వస్తోంది? సమస్యలు ఏమైనా ఉన్నాయా? అని అడిగి తెలుసుకున్నారు.

వైసీపీ పాలనలో రాష్ట్రం 40 ఏళ్ళు వెనక్కి వెళ్ళిపోయిందని, ఇచ్చిన మాటలన్నీ తప్పి జగన్ మాట, మడమ తిప్పేశారని విమర్శించారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవగానే ఇచ్చిన మాట ప్రకారం ఫించన్ పెంచారని తెలిపారు.

పెనుకొండ టౌన్‌లో అమృత్ స్కీం ద్వారా 87 కోట్లతో ఓహెచ్ ఎస్ఆర్ ట్యాంకులు, పైప్ లైన్ ఇంటింటికీ కొళాయి ద్వారా నీటి మంచినీటి అందజేస్తామని, అదేవిధంగా సెంటర్ లైటింగ్ కి 10 లక్షల రూపాయలతో ప్రతిపాదనలు కూడా పంపామని, డివైడర్స్ కు మధ్యలో ప్లాంటేషన్ కోసం లక్ష రూపాయలు కేటాయించామని, కాలువల మరమ్మతుకు, కాలువల్లోని వ్యర్థాలు తొలగించేందుకు 11 లక్షల రూపాయలతో నిధులు కేటాయించామని వెల్లడించారు. అలాగే, అదేవిధంగా రైల్వే స్టేషన్ రోడ్డు, కోనాపురం రోడ్డుకి ప్రతిపాదనలు పంపామని, టీటీడీ కల్యాణ మండపం కోసం ఆరు కోట్లతో మూడు అంతస్తుల నిర్మించడానికి టీటీడీ వారు ఆమోదించారని చెప్పారు.

## జగన్ రెడ్డి పాలనలో రైతుల ఆత్మహత్యలు!

● ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు

**వినుకొండ, మహానాడు:** గడిచిన అయిదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రంలో రైతులకు ఆత్మహత్యలు తప్ప ఒరిగిందేంటని తెలుగుదేశం పార్టీ(టీడీపీ) వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు సూటిగా ప్రశ్నించారు. జగన్ ప్రభుత్వంలో ఏడాదికి 1100 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని, అప్పులపాలయ్యారని ఆవేదన వ్యక్తం చేసిన ఆయన ఆ పరిస్థితి మార్చాలనే ప్రజాప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. బొల్లాపల్లి మండలం పేర్లపాడులో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు పాల్గొన్నారు. గ్రామ సమీపంలో సాగు చేస్తున్న మిరప పంటను పరిశీలించారు. డ్రోన్ ద్వారా మిరప పంటకు మందుల పిచికారీ చేశారు. ఎమ్మెల్యే జీవీ స్వయంగా డ్రోన్‌ను ఆపరేట్ చేశారు.

ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే జీవీ... చంద్రబాబు వస్తే వర్షాలు పడవు, జలాశయాలు ఎండిపోతాయని వైసీపీ నేతలు దుష్ప్రచారం చేశారని, కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే శ్రీశైలం, నాగార్జునసాగర్, పులిచింతల, ప్రకాశం బ్యారేజీ సహా జలాశయాలన్ని జలకళతో ఉట్టిపడుతున్నాయన్నారు. దీనికేం సమా ధానం చెబుతారని నిలదీశారు. పంటలకు గిట్టుబాటు ధర కూడా కల్పిస్తామని, రైతులంతా సంతోషంగా ఉంటారన్నారు. చంద్రబాబు మళ్లీ తిరిగి వ్యవసాయ పరికరాలు, ట్రాక్టర్లు, యాంత్రీకరణ యంత్రాలు సహా అన్నింటిపై రాయితీలు ఇస్తున్నారన్నారు.

2014-19లో ఉద్యానవన శాఖ ద్వారా మొక్కలు ఇచ్చామని,



ఉద్యాన పంటలను ప్రోత్సహించారని తెలిపారు. రైతులకు సకాలంలో ఎరువులు, విత్తనాలు ఇస్తామని, ఎక్కడైనా అందకపోయినా, బ్లాక్ మార్కెట్ జరిగినా వెంటనే అధికారులతో పాటు తన దృష్టికి తీసుకురావాలని సూచించారు.

బ్లాక్ మార్కెట్‌లో అమ్మేవారి లైసెన్సులు రద్దు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని వ్యవసాయశాఖ అధికారులకు ఆదేశించారు. ప్రతి రైతు సంతోషంగా ఉండేలా గిట్టుబాటు ధర కూడా కల్పిస్తామన్నారు. జనసేన ఉమ్మడి జిల్లాల సమన్వయకర్త నిశంకర్ శ్రీనివాసరావు, వివిధ శాఖల ప్రభుత్వాధి కారులు, టీడీపీ నాయకులు జరపాల గోవింద నాయక్,పెమ్మసాని నాగేశ్వరరావు, టీప్పిశెట్టి వెంకటేశ్వర్లు, దాసరి కోటేశ్వర రావు,ఇంకా పలువురు గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## సాగునీటి సంఘాలకు ఎన్నికలు

● త్వరలో షెడ్యూల్ విడుదల

● అధికారులతో సమీక్షలో మంత్రి నిమ్మల రామానాయుడు

**విజయవాడ, మహానాడు:** సాగునీటి సంఘాల ఎన్నికల షెడ్యూల్ విడుదల, ఎన్నికల నిర్వహణ పై జలవనరుల శాఖ అధికారులతో మంత్రి నిమ్మల రామానాయుడు మంగళవారం సమీక్షించారు.

విజయవాడ జలవనరుల శాఖ క్యాంపు కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఇరిగేషన్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జి.సాయి ప్రసాద్, కాడా కమిషనర్ రామ సుందర రెడ్డి, ఈఎన్సీ ఎం.వెంకటేశ్వరరావులు హాజరయ్యారు. సాగు నీటి సంఘాల ఎన్నికలకు సంబంధించిన షెడ్యూల్ విడుదల చేయడం, ఎన్నికలు ఏవిధంగా నిర్వహించాలి అనే అంశాలపై సమగ్రంగా సమీక్షించారు.

ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసిన తరువాత 40 రోజుల్లోగా, అనగా నవంబర్‌లో ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలని దీని కోసం అన్ని జిల్లాల కలెక్టర్లు, ఇరిగేషన్ సిఈ, ఎస్ఈలతో త్వరలోనే సమీక్ష నిర్వహించి, ఎన్ని కల ఏర్పాట్లు చేస్తామని అన్నారు.

అయిదేళ్ళ పాలనలో కుంటుబడిన సాగు నీటి వ్యవస్థను, సాగు నీటి సంఘాల ద్వారా, రైతుల ప్రాతి నిధ్యంతో గాడిలో పెట్టే ప్రయత్నం చేస్తున్నామని మంత్రి తెలిపారు.



జనం గుండె చప్పుడు

# మహానాడు

9

www.mahanaadu.com


డిజిటల్ న్యూస్ పేపర్ ‖ బుధవారం 02, అక్టోబర్ 2024 ‖








కర్నూలు జిల్లా, పత్తికొండ నియోజకవర్గం, పుచ్చకాయలమాడలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. నేరుగా లబ్ధిదారుల ఇళ్లకే వెళ్లి సీఎం పింఛన్లు అందజేశారు. ప్రజల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పిల్లలతో సరదాగా ముచ్చటించారు. బాధితులు, దివ్యాంగుల నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. ఆలయంలో పూజలు నిర్వహించారు. ప్రజావేదిక సభలో ప్రజలను ఉద్దేశించి ముఖ్యమంత్రి ప్రసంగించారు.










































జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ బుధవారం 02, అక్టోబర్ 2024 ‖



## 'శ్వాగ్' ఇంటిల్లిపాది చూడదగ్గ సినిమా

**- హీరో శ్రీవిష్ణు**



**కింగ్ ఆఫ్ కంటెంట్ శ్రీవిష్ణు, ట్యాలెంటెడ్ డైరెక్టర్ హసిత్ గోలి అప్ కమింగ్ హిలేరియస్ ఎంటర్ టైనర్ 'శ్వాగ్'. పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై నిర్మాత టీజీ విశ్వప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. రీతూ వర్మ హీరోయిన్ గా నటిస్తున్న ఈ చిత్రంలో మీరా జాస్మిన్, దక్ష నాగర్కర్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. శ్వాగ్ అక్టోబర్ 4న థియేటర్లలో విడుదల కానుంది. ఈ నేపథ్యంలో హీరో శ్రీవిష్ణు విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు.**

**శ్వాగ్ సినిమా గురించి, ఇందులో మీ రాజ్యం గురించి చెప్పండి ?**

శ్వాగ్.. అంటే శ్వాగనిక వంశానికి సుస్వాగతం. అంత పెద్ద టైటిల్ ని పలకడానికి ఇబ్బందిగా ఉంటుందని షార్ట్ గా 'శ్వాగ్' అని టైటిల్ పెట్టాం.

శ్వాగ్ ఒక వంశానికి సంబధించిన కథ. మాత్రు, పితృస్వామ్యం అనే క్లాష్ నుంచి 1500 సంవంత్సవంలో మొదలయ్యే కథ. మగ గొప్పా? ఆడ గొప్పా ? అనే అంశంపై చిన్న టిట్ ఫర్ టాట్ లాంటి కథ. తెలుగు ప్రేక్షకులు కొత్త కథ ఎప్పుడు చెప్పినా ఆదరించారు. అదే ధైర్యంతో ఈ సినిమా చేయడం జరిగింది.

నేను ఎప్పుడూ డ్యుయల్ రోల్స్ చేయలేదు. ఇందులో నాలుగు పాత్రలు చేశాను. అందరూ ఒకే పోలికతో వుండే ఒకే వంశస్తులే. నాలుగు పాత్రలు వున్నప్పుడు ఎలా చేయాలనేది ఛాలెంజ్ గా అనిపించింది. వన్స్ గెటప్స్ అన్నీ సెట్ అయ్యాక.. చాలా బాగా కుదిరింది. సినిమా చాలా బావొచ్చింది. ఇంటిల్లిపాది చూడదగ్గ సినిమా ఇది. పెద్దవాళ్ళకి సినిమా విపరీతంగా నచ్చుతుంది. అలాగే యంగ్ ఆడియన్స్ కావాల్సిన అన్ని ఎలిమెంట్స్ సినిమాలో వున్నాయి. సినిమా చూసి పేరెంట్స్ ని కూడా సినిమాకి తీసుకువెళ్తారు. ఈ జనరేషన్ తెలుసుకోవాల్సిన చాలా విషయాలు ఇందులో వున్నాయి. మన వంశం గురించి, పెద్దల గురించి, తాతల గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఏమిటనేది ఇందులో చాలా చక్కగా చూపించడం జరిగింది.

చాలా పెద్ద కథ ఇది. రెండున్న గంటల్లో ఇంత పెద్ద కథ చెప్పారా అని సినిమా చూసిన తర్వాత దర్శకుడిని ప్రేక్షకులు అభినందిస్తారు. కథలో బాగంగానే ఎంటర్‌టైన్మెంట్ వుంటుంది. అందరి ఆడియన్స్ కి ఈ సినిమా తప్పకుండా నచ్చుతుంది. నా కెరీర్ లో ఈ సినిమా వన్ అఫ్ ది టాప్ ఫిల్మ్ గా నిలుస్తుందనే నమ్మకం వుంది.

**శ్వాగ్ టైటిల్ లో డాగ్స్ కనిపిస్తాయి.. దాని గురించి చెప్పండి ?**

శ్వాగనిక వంశ రాజులు సింహాసనాలపై కూర్చుకున్నప్పుడు పక్కన డాగ్స్ ని పెట్టుకుంటారు. డాగ్స్ ని గుంపులు వేసుకొని వస్తుంటారు. అదొక సింబాలిక్ గా టైటిల్ లో పెట్టాం. ఇందులో క్యారెక్టర్ బ్యాక్ స్టోరీస్ బాగా కుదిరాయి. రీతూ వర్మ క్యారెక్టర్ లో చాలా మంచి ట్రాన్స్ ఫర్మేషన్ వుంటుంది. ఈ సినిమా చూసాక ఆడవాళ్ళని ఒక మెట్టు ఎక్కువ అభిమానం, గౌరవంతో చూస్తాం. భవభూతి క్యారెక్టర్ ని కూడా సినిమా పూర్తయిన తర్వాత ఆడవాళ్ళు అందరూ చాలా ఇష్టపడతారు. ఈ సినిమా చూసినప్పుడు నటులు కాకుండా పాత్రలే గుర్తుంటాయి.

**'శ్వాగ్'లో నాలుగు తరాలని చూపించారు కదా? స్క్రీన్ ప్లే ఎలా వుంటుంది?**

ఒక కుటుంబం కథ చెప్పినప్పుడు స్క్రీన్ ప్లే అందరికీ అర్ధమేయ్యేలా వుండాలి. ఎలాంటి కన్ఫ్యుజన్ వుండకూడదు. శ్వాగ్ లో స్క్రీన్ ప్లే అందరికీ అర్ధమయ్యేలా చాలా ఎంగేజింగ్ గా వుంటుంది. సింపుల్ గా వుంటునే చాలా కొత్తగా వుంటుంది.

**మీరా జాస్మిన్ క్యారెక్టర్ గురించి?**

మీరా జాస్మిన్ చాలా అద్భుతంగా చేశారు. 90లో మదర్ లాంటి క్యారెక్టర్. ఆ క్యారెక్టర్‌ని చూసినప్పుడు అందరి మదర్స్ గుర్తుకు వస్తారు. ఆ పాత్ర చాలా హుందాగా హెూమ్లీగా వుంటుంది. యునానిమస్‌గా అందరికీ నచ్చుతుంది.



## 'గేమ్ చేంజర్'లో రామ్ చరణ్‌ని సరికొత్తగా చూస్తారు

**- డైరెక్టర్ శంకర్**


గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, సెన్సేషనల్ డైరెక్టర్ శంకర్ కాంబినేషన్‌లో రూపొందుతోన్న భారీ బడ్జెట్ చిత్రం 'గేమ్ చేంజర్'. శ్రీమతి అనిత సమర్పణలో శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్, జీ స్టూడియోస్, దిల్‌రాజు ప్రొడక్షన్స్ బ్యానర్స్‌పై దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తోన్న ఈ సినిమాలో కియారా అద్వాని హీరోయిన్. 2024 క్రిస్మస్ సందర్భంగా సినిమాను తెలుగు, తమిళ్, హిందీ భాషల్లో విడుదలకు సిద్ధమవుతోన్న ఈ సినిమా నుంచి సెకండ్ సాంగ్ 'రా మచ్చా మచ్చా..' సాంగ్‌ను సెయింట్ మార్టిన్స్ కాలేజ్‌లో స్టూడెంట్స్ సమక్షంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా.. స్టార్ డైరెక్టర్ శంకర్ మాట్లాడుతూ "నేను డైరెక్ట్ చేసిన ప్రతీ సినిమాను తెలుగు ప్రేక్షకులు ఎంతగానో ఆదరించారు. అలాంటి ప్రేక్షకుల కోసం ఓ స్ట్రయిట్ మూవీ చేయాలని ఎప్పటి నుంచో అనుకుంటున్నాను. ఇప్పుడు 'గేమ్ చేంజర్' రూపంలో అది నేరవేరుతుంది. దిల్‌రాజు, శిరీష్‌గారి నిర్మాతలుగా ఈ మూవీ తెరకెక్కుతుంది. పక్కా తెలుగు సినిమాలా ప్రతి విషయంలో కేర్ తీసుకుని ఎంతో జాగ్రత్తగా దీన్ని తెరకెక్కించాను. సాంగ్స్ విషయానికి వస్తే నేను హీరో ఇంట్రడక్షన్ సాంగ్ ఏ సినిమాలోనూ చేయలేదు. కానీ తొలిసారి 'గేమ్ చేంజర్'లో అలాంటి హీరో ఇంట్రోసాంగ్ చేశాను. తెలుగు సంస్కృతిని చూపించటానికి 1000 మంది జానపద కళకారులతో పాటను చిత్రీకరించాం. తమన్‌గారు రెండు రోజులు అన్నీ ట్యూన్స్‌ను రికార్డ్ చేసి ఈ పాటను తమన్ చేయటం విశేషం. రామ్ చరణ్‌ని సరికొత్తగా డిఫరెంట్ డైమన్షన్స్‌లో చూడొచ్చు. ఆయన మంచి డాన్సర్. పెర్ఫామర్. ఆ సాంగ్‌లో అద్భుతంగా డాన్స్ చేశారు. ఈ సాంగ్‌లో ఒక నిమిషం పాటు వచ్చే బీజీఎంను ఆయన సింగిల్ టేక్ డాన్స్‌తో పూర్తి చేశారు.

మేకర్స్ అన్‌కాంప్రమైజ్డ్‌గా సినిమాను నిర్మించారు. దిల్‌రాజు, శిరీష్‌గారికి స్పెషల్ థాంక్స్. శ్రీకాంత్ ఫస్ట్ టైమ్ ఓ డిఫరెంట్ రోల్‌లో కనిపిస్తారు. ఎస్.జె.సూర్య నట రాక్షసుడు. చరణ్, సూర్య మధ్య సన్నివేశాలను ఎంతో బాగా ఎంజాయ్ చేస్తారు. అనంత్ శ్రీరామ్ పాటను అద్భుతంగా రాశారు. ఈ పాటను రేపు స్క్రీన్‌పై చూస్తున్నప్పుడు నోస్టాలజిక్ ఫీలింగ్ వస్తుంది" అన్నారు.

## పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాల్లో "దీక్ష"

ఆర్.కె. ఫిలింస్, స్నిగ్ధ క్రియేషన్స్ బ్యానర్స్‌పై ప్రముఖ దర్శక, నిర్మాత, తెలంగాణ ఫిలిం ఛాంబర్ అధ్యక్షుడు ప్రతాని రామకృష్ణగౌడ్ స్వీయ దర్శకత్వంలో రూపొందిస్తున్న చిత్రం 'దీక్ష'. పినిశెట్టి అశోక్ కుమార్, ఆర్ కె. గౌడ్ నిర్మాతలు. కిరణ్‌కుమార్, అలేఖ్యరెడ్డి జంటగా నటిస్తున్నారు. తాజాగా జరిగిన కార్యక్రమంలో ఈ చిత్ర ప్రోగ్రెస్ ను తెలిపారు దర్శక నిర్మాత ఆర్ కే గౌడ్. ఈ సందర్భంగా దర్శక నిర్మాత ఆర్.కె.గౌడ్ మాట్లాడుతూ – మా 'దీక్ష' సినిమా షూటింగ్ పూర్తి చేసుకుని, గ్రాఫిక్ వర్క్, పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ చిత్రంలో 5 పాటలున్నాయి. సంగీత దర్శకుడు రాజ్ కిరణ్ అద్భుతమైన మ్యూజిక్ అందించారు. మంచి కంటెంట్ ఉన్న సినిమా. అక్సఖాన్ స్పెషల్ సాంగ్ లో అద్భుతమైన డాన్స్ చేసింది. జె వి ఆర్ మంచి క్యారెక్టర్ లో నటించారు. "దీక్ష" ఉంటే ఏదైనా సాధించగలం అనే పాయింట్ తో మూవీని తెరకెక్కించాం. ఈ పాయింట్ ప్రతి ఒక్క ప్రేక్షకుడికీ కనెక్ట్ అవుతుంది. ఎందుకంటే మన లైఫ్ లో కూడా ఏదో ఒకటి సాధించాలనే తపనతోనే ఉంటాయి. ఈ మూవీలో హీరో కిరణ్ పర్ ఫార్మెన్స్ ఆకట్టుకుంటుంది. ఆయనకు హీరోగా మంచి పేరు తెచ్చే చిత్రమిది. మా ప్రొడ్యూసర్ అశోక్ కుమార్ వెనకుండి మమ్మల్ని నడిపిస్తున్నారు. ఆయనకు థ్యాంక్స్ చెబుతున్నాఅన్నారు.






మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ హైలీ యాంటిసిపేటెడ్ పీరియడ్ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'మట్కా' షూటింగ్ చివరి దశలో ఉంది. ప్రస్తుతం, టీమ్ వరుణ్ తేజ్, ఫైటర్స్‌తో కూడిన చాలా కీలకమైన, ఇంటెన్స్ యాక్షన్ ఎపిసోడ్‌ను చిత్రీకరిస్తోంది. కరుణ కుమార్ దర్శకత్వంలో వైర ఎంటర్‌టైన్‌మెంట్స్, ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌లపై డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి నిర్మిస్తున్న 'మట్కా' వరుణ్ తేజ్‌కి మోస్ట్ హై బడ్జెట్ మూవీ. ప్రొడక్షన్ చివరి దశలో వుండటంతో పాటు పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ కూడా శరవేగంగా జరగడంతో 'మట్కా' మేకర్స్ సినిమా రిలీజ్ డేట్ ని అనౌన్స్ చేశారు. ఈ చిత్రం కార్తీక పూర్ణిమకు ముందుగా నవంబర్ 14న థియేటర్లలోకి రానుంది, సినిమాకి లాంగ్ వీకెండ్ అడ్వాంటేజ్ వుంటుంది. ఫస్ట్ లుక్ పోస్టర్ తో అదరగొట్టిన మేకర్స్ సెకండ్ లుక్ రిలీజ్ చేశారు. వరుణ్ తేజ్ పోస్టర్‌లో రెట్రో అవతార్, సూట్‌లో సిగరెట్ కాలుస్తూ మెట్లపై నడుస్తున్న పోస్టర్ అదిరిపోయింది. ప్రస్తుతం ఈ పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

## స్టార్ హీరోతో రష్మిక



నేషనల్ క్రష్ రష్మిక మందన్నా కెరీర్ బాలీవుడ్ లో జెట్ స్పీడ్ తో పరుగులు పెడుతోన్న సంగతి తెలిసిందే. వచ్చిన ఏ అవకాశాన్ని అమ్మడు విడిచి పెట్టడం లేదు. రానిరానీ అంటూ కొత్త చిత్రాలకు సంతకాలు మీద సంతకాలు చేస్తూనే ఉంది. అకౌంట్ కోట్ల రూపాయల పారితోషికం జమ చేస్తుంది. ప్రస్తుతం అమ్మడి చేతిలో హిందీలో మూడు , నాలుగు రెడీగా ఉన్న సంగతి తెలిసిందే. అందులో ఒకటి స్టార్ హీరో సల్మాన్ ఖాన్ సరసన నటిస్తోన్న –సికందర్–. మురగదాస్ దర్శకత్వం వహిస్తోన్న హై.–ఆక్టేన్ యాక్షన్ ఎంటర్ ఎంటర్ టైన్ మెంట్ పై ఎలాంటి అంచనాలున్నాయో చెప్పాల్సిన పనిలేదు. ఇందులో రష్మిక తన్నకన్నా వయసులో బాగా పెద్దవాడైన సల్మాన్ తోనే రొమాన్స్ చేస్తుంది. ఎప్పుడూ రొమాన్స్ జోలికి వేళ్ళని మురగదాస్ సైతం ఈసారి సల్మాన్ –రష్మిక మధ్య కొన్ని క్లోజ్ సన్నివేశాలు రాసినట్లు ఇప్పటికే ప్రచారంలో ఉంది. అయితే ఈ సినిమాతో రష్మిక కాస్త ఇబ్బంది పడుతున్నట్లుగా తెలుస్తోంది. ఇటీవల అకాల వర్షాల కారణంగా షూటింగ్ అనుకున్న షెడ్యూల్ ప్రకారం జరగలేదట. సెప్టెంబర్ లో భారీ వర్షపాతం నమోద వ్వడంతో షూటింగ్ కొన్ని రోజుల పాటు పాజ్ చేసారని సమాచారం. తొలి రెండు రోజులు సెట్స్ కి వెళ్లి తిరిగి వచ్చేయవల్సిన పరిస్థితులు. దీంతో ఆమరుసటి ఉదయం 7 గంటలకే పనిమొదలు పెట్టాల్సి రావడంతో ఉదాయాన్నే షూటింగ్ అనే సరికి రష్మిక అసౌకర్యానికి గురైందట. గుర్ గావ్ లోని ఎస్ పీ ఆర్ ఎఫ్ గ్రౌండ్ లో కొన్ని సన్నివేశాలు షూట్ చేయాల్సి ఉండగా వర్షం కారణంగా గ్రౌండ్ అంతా నీట మునగడంతో ఇలాంటి పరిస్థితులు ఎదురైనట్లు యూనిట్ చెబుతుంది.

Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144